SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 137

విజయవాడ, బుధవారం 18-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అవయవములను అణగద్రొక్కి పెడదుకు
అవయవమునకు ఉత్తేజాన్ని కలిగించును
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా — 1

జంటనగరాలలో పాకిస్తానీల అరాచక కృత్యాల నివారణకు కఠిన చర్యలు

శాసనసభలో ముఖ్యమంత్రి హామీ

కాశ్మీర్‌లోపాక్ అతిక్రమణలద్వారా రాజధానిలో విద్రోహానికి పాల్పడవచ్చని సభ్యుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 17:

పాకిస్తాన్‌నుంచి హైదరాబాదు వచ్చి ఇక్కడ అరాచకాన్ని సృష్టించాలని ప్రయత్నించే వ్యక్తులపై రాష్ట్రప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో హెచ్చరిక చేశారు.

శ్రీయుతులు వందేమాతరం రామచంద్రరావు, ఎం. రామగోపాలరెడ్డి (మేనల్ జెమా క్రాట్స్) రామచంద్రరావు చేసిందే ప్రవేశపెట్టిన సవధాన తీర్మానానికి సమాధానమిస్తూ, కొందరు దుష్టశక్తులు సంఘ విద్రోహ కార్యకలాపాలలో పాల్గొని "పాకిస్తాన్ జిందాబాద్" అని ఇక్కడ నినాదాలు చేసిన కొన్ని సందర్భాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సభ్యులు చేసిన విజ్ఞప్తికి సమాధానంగా ప్రభుత్వం అన్ని విషయాలు గమనిస్తున్నదనీ, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొనడంలో ప్రభుత్వం వెనుకాడబోదనే హామీని ముఖ్య మంత్రి ఇచ్చారు.

ఉప సభాపతి శ్రీ వాసుదేవ నాయక్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.

అంతకు ముందు తీర్మానంపై మాట్లాడుతూ కాశ్మీర్‌లో జరుగుతున్న విధంగా హైదరాబాదులో పాకిస్తానీయులు జొరబడి అశాంతిని సృష్టించగల సమయం రాబోతోందని శ్రీ వందేమాతరం పేర్కొనగా సంఘ విద్రోహ వ్యక్తులు కొందరు జైళ్లనుంచి విడుదలయ్యే సమయాలలో వారివర్గం వారు స్వాగతం చెబుతూ "పాకిస్తాన్ జిందాబాద్" అనే నినాదాలు చేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. అటువంటి ద్రోహులలో కూడిన సంఘాలు జంట నగరాలలో అనేక ప్రాంతాలలో పని చేస్తూ, ప్రజలను బెదరిస్తూన్నాయని శ్రీ రామచంద్రరావు చెప్పారు. గతంలో కొందరు పాకిస్తానీయులు ఇక్కడ దాని ఉంచుకున్న ఆయుధ సామగ్రిని కూడా ఇప్పుడు అవసరమైతే ఉపయోగించగల అవకాశం ఉన్నదనీ, పరిస్థితి మొత్తం మీద విచారించదనీ హెచ్చరించారు.

శ్రీ రామగోపాలరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కొన్ని వర్గాలకు పాకిస్తాన్ వారికి దగ్గర సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నదనీ, ఇది పెద్ద కుట్రకు దారి తీసే అవకాశం ఉన్నదనీ అన్నారు. ఇటీవల విద్యార్థుల సమ్మె సందర్భంలో అబిడ్స్ ప్రాంతంలో కొన్ని దుకాణాలు ఆస్తిని ఉద్దేశ్య పూర్వకంగా నష్టంచేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. అబిడ్స్ సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, ఈ ప్రమాదం ఏ హద్దుల్లోకొస్తుందో ప్రభుత్వం గమనించాలని శ్రీ రామగోపాలరెడ్డి కోరారు.

శ్రీరామచంద్రరావుదేశపాండే అనుమతి ఏదీ లేకుండానే పాకిస్తానీయులు హైదరాబాదులో జొరబడడంజరుగుతోందనీ, అట్లాగే మనమంచి కూడా కొందరు వెడుతున్నారనీ ఎంతమంది విషయంలో ఇలా జరిగిందీ సంఖ్యలు సేకరించి తెలియ జెయ్యాలనీ, ఇకముందు ఇటువంటి పాటిని అరికట్టడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ పరిస్థితి

అమెరికా, రష్యా, బ్రిటన్‌లకు ఎప్పటికప్పుడు నివేదన

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కాశ్మీర్‌లో పాకిస్తానీయుల కవ్వింపు చర్యల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని సరించి భారత ప్రభుత్వం అమెరికా, బ్రిటన్, రష్యాలకు ఎప్పటికప్పుడు పూర్తి వివరాలను తెలియజేస్తున్నదని విదేశాంగమంత్రిత్వశాఖ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 17:

పరంభం ధర	29.75
ముగింపు ధర	29.75

విదేశాంగ మంత్రుల చర్చలు

కచ్ సమస్యకే పరిమితమని భారతప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కచ్‌వివాదాలపై భారత, పాకిస్తాన్ విదేశాంగమంత్రుల మధ్య చర్చలు అనుకున్న కార్యక్రమం ప్రకారం వచ్చే శుక్రవారంనాడు న్యూఢిల్లీలో జరుగగలదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

రానున్న చర్చలలో కచ్‌సమస్యపై మాత్రమే భారత్ సంతకాలు జరుపుతుందనీ, ఇతర సమస్యలను లేవదీయడానికి పాకిస్తాన్ యత్నిస్తే, దానికి అంగీకరించబోదని ఆ ప్రతినిధి స్పష్టం చేశారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ. ఎ. భుట్టో ఆగస్టు 19 వ తేదీ సాయంకాలం న్యూఢిల్లీ వస్తున్నారు.

ఈ చర్చలలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి శ్రీస్వరణసింగ్ నాయకత్వంవహిస్తారు.

"కచ్ ఒప్పందాన్ని త్రోసిపుచ్చాలి"

లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

కాశ్మీర్‌లో శాంతికి పాకిస్తాన్ భంగం కలిగిస్తున్న దృష్ట్యా కచ్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని భారత్ వ్యతిరేకించాలని నేడు లోక్ సభలో జనసంఘ్, ప్రజాసోషలిస్టు, రిపబ్లికన్, సంయుక్త సోషలిస్టుపార్టీల ప్రతినిధులు కోరారు.

జనసంఘ నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేది కచ్‌ఒడంబడికపై రెండవరోజు చర్చను ప్రారంభిస్తూ, పాకిస్తాన్ దురాక్రమణకాంక్ష పెచ్చేగిపోతున్నదని, కచ్‌లో వలె భారత్ లొంగిపోయినట్లయితే ఇదేదీకి అంతులేకుండాపోతుందని అన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ (పి. ఎస్. పి.) మాట్లాడుతూ, కచ్‌బాడుపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపినపుడు 1960 లో కుదిరిన ఒప్పందాన్ని భారత్ త్రోసిపుచ్చి, నిన్న కార్గిల్ స్థావరాలను భారత్ సైన్యం తిరిగి స్వాధీనం చేసుకున్నపుడు దురాక్రమణదారులను తరిమికొట్టినట్టే ధైర్యసాహసాలను ప్రదర్శించవలసిందని అన్నారు.

దేశరక్షణద్దులను సమర్థంగా పరిరక్షించాలనే ఆశీస్సుల్ని ప్రభుత్వం పెంపొందించుకోవాలని, కచ్‌బాడు ఒడంబడికలాంటి ఒప్పందాలపై సంతకాలద్వారా దురాక్రమణదారులకు లొంగిపోరాదని శ్రీ ఆర్. ఎస్. యాదవ్ (ఎస్. ఎస్. పి.) కోరారు.

కాంగ్రెస్ సభ్యులు హరీంద్ర శః ఒడంబడికను సమర్థిస్తూ, వివాదాల పరిష్కారానికి అంతర్జాతీయంగా ఆమోదించబడిన మార్గాలను అనుసరించడం, భారతకు గౌరవప్రదమైనదేనని ఇది కుదుర్చుకోవడమే దన్నారు. అయితే పాకిస్తాన్‌తో ఒప్పందాల విషయంలో జాగ్రత్తగా వుండాలన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్ అంథోనీ మాట్లాడుతూ, కచ్‌ఒడంబడికను కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన సంఘటనలతో ముడిపెట్టరాదని కోరారు.

కచ్‌ఒడంబడికను కుదుర్చుకోవడం "మహాపాపమని" ఆచార్య జె. బి. కృపలానీ ఖండిస్తూ, ఈ ఒప్పందాన్ని త్రోసిపుచ్చాలనీ, త్వరలో జరగ నిర్ణయించిన విదేశాంగమంత్రుల సమావేశం రద్దుచేయాలని కోరారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ దినేశ్ భట్టాచార్య ఈ ఒడంబడికను సమర్థించడమే కాకుండా చైనాతో సరహద్దు వివాదం పరిష్కారానికి కూడా ఇదేవిధాలం అవలంబించాలన్నారు.

పాకిస్తాన్, చైనాతో భారత్ ఒప్పందాలు రావాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ కోరలేదా ? అని ఆయన ప్రశ్నించారు.

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి చేపు చర్చను ముగిస్తారు.



అణ్వాయుధ వ్యాప్తి నిరోధం

శ్రీ జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 17: అణ్వస్త్ర రహిత దేశాలను అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించడానికి ఒక ఒడంబడికను రూపొందించవలసిందిగా 17 రాజ్యాల జెనీవా నిరాయుధీకరణ సభకు అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నేడు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర నిషేధం పాక్షిక ఒప్పందం శాంతి సాధనమధ్యంలో ప్రప్రథమ అశాజనకమైన, సహాయకారి అయిన చర్య అని శ్రీ జాన్సన్ యీ ప్రకటనలో పేర్కొన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి ఒప్పందాన్ని సాధించడం ఈ గమ్యం కొనసాగడానికి తీసుకొనవలసిన రెండవ చర్య అని ఆయన అన్నారు.

భారతీయ చౌకీలపై ఇంకా పాక్ కాల్పులు

అతిక్రమణదారులు గృహదహనాలను, లూటీలను కొనసాగిస్తున్నట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

పాక్ అతిక్రమణదారులు ఇంకా కాశ్మీర్ గ్రామాలలో గృహదహనాలను, లూటీలను జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

పాకిస్తానీ సేనలు ఆగస్టు 16 వ తేదీం యుద్ధ విరమణ శ్రేణి పొడవునా వివిధ రంగాలలో భారతీయ చౌకీలపై శతఘ్నులతోను మధ్య తరగతి ఫిరంగులతోను, మెషీన్‌గన్‌లతోను కాల్పులు జరిపాయి

భద్రతాదళాలు విస్తృతంగా అమలు జరిపిన తుదిదెబ్బ కార్యక్రమం ఫలితంగా పాక్ అతిక్రమణదారుల పద్దుమణిగినట్లు కన్పిస్తున్నది. కాని వారు అక్కడక్కడా గృహదహనాలు, లూటీలను జరుపుతున్నట్లు, పెక్కుచోట్ల గోధుమలను, బియ్యాన్ని అపహరించుకొనిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

శ్రీనగర్‌లోమాత్రం పరిస్థితి ప్రశాంతంగా వుంది. ప్రజాజీవనం మామూలుగానే కొనసాగుతున్నది.

మన భద్రతాదళాలు నిన్న కార్గిల్‌రంగంలోని పాకిస్తాన్ చౌకీలను పునరాక్రమించుకొన్నతర్వాత అక్కడ కొత్త సంఘటనలు జరిగినట్లు ఎలాంటివార్త రాలేదు. పాక్ అతిక్రమణదారులు కార్గిల్‌రంగంలో భారత భద్రతాదళాలను ఎదుర్కొని, శ్రీనగర్—లే రహదారిని ఛేదించడంలో విజయవంతమైనపని పాకిస్తాన్ రేడియో చెప్పుకొన్నది.

అయితే శ్రీనగర్—లే రహదారిని పాక్ అతిక్రమణదారులు ఛేదించారన్న వాదం పూర్తిగా అసత్యమని, రహదారిపై రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలుగలేదని రక్షణ శాఖ ప్రతినిధి తెలిపారు.

ఇదిలా వుండగా ఆగస్టు 16 వ తేదీన పాకిస్తానీసేనలు జమ్మూ—కాశ్మీర్‌లోని వివిధ రంగాలలో యుద్ధవిరమణశ్రేణి పొడవునా పున్న భారతీయ చౌకీలపై మోర్టార్లతోను, మధ్యతరగతి ఫిరంగులతోను, మెషీన్‌గన్‌లతోను కాల్పులు జరిపినట్లు తెలిసింది. మన భద్రతాదళాలు ఎదురు కాల్పులు జరిపాయి.

శ్రీనగర్‌కు ఈశాన్యంగా యుద్ధవిరమణ శ్రేణిపై ఒకటిన్నర మైళ్ళదూరంలో పున్న కేరన్‌రంగంలో పాకిస్తానీసేనలు ఆగస్టు 13 వ తేదీన ఒక భారతీయ చౌకీపై కాల్పులు జరుపగా, భారత భద్రతాదళాలు ఎదురు దెబ్బ తీశాయని, తత్ఫలితంగా ముగ్గురు పాక్ సైనికులు హతమైనారని, ఇక్కడకు అరణ్యంగా లందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

ఆగస్టు 15 వ తేదీన సమితి పరిశీలకులు ప్రయాణం చేస్తున్న సమితి బసుపై పాక్ సేనలు కాల్పులు జరిపాయి. పూంచ్‌రంగంలోని భారతీయ చౌకీవద్ద సమితి పరిశీలకులు వున్న సమయంలో శః కాల్పులు సంభవించాయి. సమితి పరిశీలకులు శ్రేణులతాన్ని

(మిగతా 3 వ పేజీలో)

పోలీస్ చౌకీపై పాకిస్తానీలదాడి

భారత దళాలు త్రిప్పికొట్టిన సంఘటన

శ్రీనగర్, ఆగస్టు 17: అక్కడకు 34 మైళ్ళ దూరంలో ఉన్న యూస్మార్గ్ పోలీస్ చౌకీపై పాకిస్తానీ అతిక్రమణదారులు గత రాత్రి కొత్తగా పెద్ద ఎత్తున జరిపిన దాడిని భారతీయ భద్రతాదళాలు త్రిప్పి కొట్టాయి.

దాదాపు 300 మంది అతిక్రమణదారులు మోర్టార్లతోను, తేలికరకం, మధ్యరకం మెషీన్‌గన్‌లతోను పోలీసుచౌకీపై కాల్పులు జరిపారని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

పోలీసు దళాలు సమర్థవంతంగా ఎదురు కాల్పులు జరపడంతో నేటి ఉదయానికల్లా దురాక్రమణదారులు తమ కాల్పులను నిలిపివేశారు. ఈ సంఘర్షణలో భారత పక్షాన ఎవరూ గాయపడలేదు. పురణించలేదు. శత్రుపక్షానఎంత జన నష్టం కలిగిందీ వెంటనే తెలియలేదు.

అతిక్రమణదారులు, భద్రతాదళాలను ఎదుర్కొనలేక ఛస్తుడు పోలీసు చౌకీలపై దాడులు సాగిస్తున్న విషయాన్ని పై సంఘటన రుజువు చేస్తున్నదని అధికార ప్రతినిధి అన్నారు.

11 మంది పాకిస్తానీయుల వధ

జమ్మూకు అయిదు మైళ్ళ దూరంలో పున్న ఒక సరిహద్దుగ్రామంలో భద్రతాదళాలు, పాక్ అతిక్రమణదారులకు ఆగస్టు 16 వ జరిగిన సంఘర్షణలో 11 మంది పాకిస్తానీయులు మరణించారని ఆ ప్రతినిధి తెలిపారు. అతిక్రమణ దారులు అంతకు ముందు నలుగురు పౌరులను హతమార్చారు.

గతవారంతో దురాక్రమణదారులకు చిక్కిన భారత భద్రతాదళం సభ్యులు కెప్టెన్ అమానుల్లా, కానిస్టేబుల్ ఘులాంకాదిర్‌లు శ్రీనగర్‌కు తప్పించుకొని వచ్చారు.

అతిక్రమణదారులను పట్టుకొనడంలో తోడ్పడే వ్యక్తులు లేగు బహుమతులను యివ్వడానికి రాష్ట్రప్రభుత్వంనిశ్చయించింది.

పశ్చిమబెంగాల్ రక్షణ చర్యలు

కలకత్తా, ఆగస్టు 17: కాశ్మీర్‌లోకి పాకిస్తానీ అక్రమ ప్రవేశాన్ని పురస్కరించుకొని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తన సరిహద్దు భద్రతాదళాలను పటిష్టం చేసింది. తూర్పు పాకిస్తాన్‌నుంచి అక్రమ ప్రవేశకులను నిరోధించడానికి చర్యలు తీసుకొనబడినవనిఅధికార ప్రతినిధి నేడు చెప్పారు.

హఫీజ్‌కు అస్వస్థత

జండీమోర్, ఆగస్టు 17: ఆయుర్వేదశాస్త్రానికి సంబంధించిన వ్యాధిన్ల నిపుణుడు గుర్తింపు పొందిన మహమ్మద్ ఇబ్రహీం నేడు ఉదయం ఇక్కడ ప్రభుత్వపోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్, రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చారు.

ఆయన నెమ్మదిగా కోలుకుంటున్నారనీ పరిస్థితి బాగానే ఉందని వైద్యులు చెప్పారు.

గోదావరి బరాజ్ :

మిత్రా సంఘం నివేదిక అందిన తర్వాతే స్థలనిర్ణయం

రాష్ట్ర శాసనసభలో శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 17:

గోదావరి బరాజ్ నిర్మాణం విషయంలో శ్రీ మిత్రా సంఘం తుది నివేదిక మరొక రెండు నెలల కాలంలో ప్రభుత్వానికి అందగలదని, ఆ నివేదికనుబట్టి బరాజ్‌ను ఎక్కడ నిర్మించాలో ప్రభుత్వం నిర్ణయిస్తుందని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

బరాజ్ నిర్మాణానికి స్థలనిర్ణయం ఇంకా ప్రభుత్వం చేయలేదుకనుక ధవళేశ్వరంనుంచి మరొకచోటికి మార్చబడుతుందనే ప్రశ్నే రాదని, శ్రీ పి. శేషావతారం వేసిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ఎగువ ప్రవాహం నిల్వశక్తి పుంటేబప్ప ధవళేశ్వరంవద్ద కట్టడంవల్ల ఎట్టి లాభమూ లేదని తెలిసిందని మంత్రి చెప్పారు. పోలవరం వద్ద పడితే ఉక్కుకర్మాగారానికి నీటివరఫరా విషయంలోకూడాలది ఉపయోగపడుతుందనే విషయాన్నిపరిశీలిస్తున్నట్లు మంత్రితెలిపారు.

గోదావరి ఆనకట్టను మరమ్మతు చేయడానికి ప్రభుత్వం చాలా పెద్దమొత్తాన్నే (రూ. 14 లక్షలు) ఖర్చుపెట్టినదని, కేంద్ర ప్రభుత్వం సహాయపడగలదని ఆశిస్తున్నామని శ్రీ సుబ్బా రెడ్డి అన్నారు.

మరికొన్ని ప్రశ్నలకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, బరాజ్ నిర్మాణానికి అవసరమైన వివరాలను సేకరించడానికి, ఒక ప్రత్యేక డివిజన్ ఇంజనీర్ పరిశీలన జరుపుతున్నారని, విశాఖపట్నం ఉక్కుకర్మాగారానికి పోలవరంవద్ద బరాజ్ నిర్మాణంలో నిమిత్తం లేకుండా మరొక "పంపింగ్ పథకం"ద్వారా నీటివరఫరాచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు.

రష్యన్ జలాంతర్గాములు కొనుగోలుకుయత్నం

బ్రిటన్ వ్యతిరేకించలేదని చవాన్ వివరణ: అణు జలాంతర్గామి కొనే ఆలోచన లేదని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: రష్యానుంచి అణ్వస్త్రశక్తి గల జలాంతర్గాములు పొందాలనే ఉద్దేశం భారత్‌కు లేదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఐ. కె. గుజాల్ ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ ప్రస్తుతం మాస్కోలో వున్న భారత ప్రతినిధి వర్గం నాలుగు జలాంతర్గాముల కొనుగోలు విషయమై సోవియట్ అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నట్టు చెప్పారు,

జలాంతర్గాములు విక్రయించుటకు రష్యా సంసిద్ధతను తెలియజేయడానికి ముందు, వాటి కొనుగోలు విషయంలో భారత దేశం బ్రిటన్, అమెరికాలలో వాకబు చేసినట్లు రక్షణమంత్రి తెలిపారు.

ప్రస్తుతం తమ ఆర్థిక యిబ్బందుల దృష్ట్యా ఈ జలాంతర్గాములు లభించేదు దానికి పరపతి సౌకర్యం కలుగ జేసేందుకు బ్రిటన్ తన అశక్తతను వెల్లడించగా భారతదేశ వాకాతి అవసరాలు తీర్చ జాలమని అమెరికా తెలియజేసింది

భారతదేశం రష్యానుంచి జలాంతర్గాములు కొనుగోలుచేయడాన్ని బ్రిటన్ ప్రతిఘటించిందని కొందరు సభ్యులు చెప్పిన విషయాలను శ్రీ చవాన్ అంగీకరించలేదు. బ్రిటన్ ప్రభు

(మిగతా 3 వ పేజీలో)

సన్యాల్ హత్యకేసులో ఇద్దరికి మరణశిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 17: సన్యాల్ హత్యకేసులో ఇద్దరునిందితులు చాంద్, మంజూర్‌లకు మరణశిక్ష విధిస్తూ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి. పి. ఆర్. సానే నేడు తీర్పు చెప్పారు.

ఈ కేసులో మరిఇద్దరు నిందితులు హరిహర్‌సింగ్, జమ్మిలకు యావజ్జీవ కారాగారశిక్ష విధించారు.

ఇల్లు బద్దలుకొట్టినందుగాను ఐ. పి. సి. సెక్షన్ 460 కింద శ్రీ చాంద్, మంజూర్‌లకు మరణాంతక కారాగారజీవితం కూడా వ్యాయమూర్తి విధించారు.

భారత ప్రభుత్వ మాజీ సొలిసిటర్ జనరల్ అయిన హెచ్. ఎన్. సన్యాల్ అక్కడ అతని వ్యక్తిగతంలో గతనిడాది సెప్టెంబర్ 8 తేదీరాత్రి హత్యచేయబడ్డారు.

ఈ సందర్భంలో ఇల్లు బద్దలగొట్టడానికి దోపిడీ, హత్య నేరాంపై పోలీసులు అయిదుగురిని అరెస్టు చేశారు.

అయిదవ నిందితుడు అమీలాల్ 'ఆప్రూవర్'గా మారిపోయాడు.



ప్రత్యేకతలో తేయువాడు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 633 TL
Greens' Advtg.

ఇంజినీరింగ్ విద్యలు

ది సివిల్ ఇంజినీరింగ్ కాలేజి, ఎలిలీ పట్నం (రిజిస్టర్డు) స్థాపితము - 1955 కేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వములచే B. E. డిగ్రీకి సమానముగా రికగ్నయిజు కాబడిన AMIE పరీక్షలకు శ్రేష్టమైన కోర్సులుకలవు. హయ్యర్ సెకండరీ, P U C., B.SC., (1 st year, B A. B SC., L.C.E., L M E. లకు ప్రత్యేక కోర్సులు కలవు. AMIE సంస్థలన్నింటికన్న హెచ్చు పరీక్ష ఫలితములు. ప్రాస్పెక్టసు, అప్లికేషను కొరకు స్టిప్సాల్‌గారికి రూ. 1—25పైసలు M. O. సంపవలెను. చేర్పుకొను తేది 20—8—65 వరకు పొడిగించబడినది.

అమ్మకము ప్రకటన

శ్రీ రామస్వామి దేవస్థానము

కడపజిల్లా పులివెందుల తాలూకా రామాపురం గ్రామములో యున్న శ్రీ రామస్వామి దేవస్థానమునకు హక్కు భుక్తములై అదే గ్రామములో యున్న 17 చదరపు అడుగుల ఇండ్ల స్థలము 28—8—65 తేదీ రామాపురంలో బహిరంగంగా అమ్మబడును.
7—8—65. వి. రామిరెడ్డి, (ధర్మకర్త)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

అందుకోబడిన సర్టిఫికేట్ల రవాణా విషయమై

ప్రభుత్వ పాంకేతిక పరీక్షలలో విజయము పొందిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు 1964 నవంబర్/డిసెంబర్ పరీక్షల వరకు రవాణా చేయబడినవని ఈ ప్రకటనద్వారా తెలియ జేయడమైనది. అట్లు పంపిన సర్టిఫికేట్లలో 1962, 1963, 1964ఏండ్లకు సంబంధించిన కొన్ని సర్టిఫికేట్లు డెలివరికాక వెనుకకు వచ్చినవి.

పరీక్షలలో విజయులుపొందిన తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు ఇంతవరకు పొందని అభ్యర్థులకు ఈ క్రింది డిపార్టుమెంటు వారు మరియొక అవకాశమును కలిగించుచున్నారు. అందునేత సర్టిఫికేట్లు పొందనివారు ఈ క్రింది వివరములు తెల్పుచూ తమ సర్టిఫికేట్లకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

1. రోల్ నెంబరు.
2. అభ్యర్థి పేరు పూర్తిగా.
3. తండ్రి పేరు.
4. పరీక్షకు సంబంధించిన సబ్జక్టు, గ్రేడు/పరీక్ష అయిన క్లాసు.
5. పరీక్షకు కూర్చొన్న సంవత్సరము మాసము.
6. సర్టిఫికేట్లు పంపవలసిన పూర్తి అడ్రసు.

ఈ క్రింది భాషాకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు పేరుతో ప్రభుత్వ ట్రెజరీలో 1/— (ఒక రూపాయి) చెల్లించి పొందిన చలానాపై దరఖాస్తులకు జతచేసి పంపవలెను.

"XXII Education—E. Technical Education ...—Fees and other receipts — Government Technical Institutes—Fees for undelivered certificates."

టైపరైటింగ్, షార్ట్‌హాండ్, అకౌంటెన్సీ బ్యాంకింగ్, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మ్యూజిక్ టీచింగ్ & ఎంబాయిడరీ, డ్రాయింగ్, పాండిచేరి వీవింగ్, ప్రింటింగ్ గ్రూప్ వైద్య పట్టభద్రులలో ఉత్తీర్ణులైనవారి ఒరిజినల్ సర్టిఫికేట్లకు సంబంధించి ఈ ప్రకటన వెలువడుచున్నది.

ఈ ప్రకటన తేదీ నుండి మూడు నెలల కాలము గడువు పెట్టబడుచూ, ఈలోగా ఒరిజినల్ సర్టిఫికేట్లు రానివారు పైన తెలిపిన పద్ధతి ననుసరించి తమ సర్టిఫికేట్లను పొందవచ్చును.

సెక్రటరీ,
స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రెయినింగ్
(ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.)

ఆంధ్రప్రదేశ్ హెచ్ ఆర్ & సి. ఇ. (పరిపాలన) శాఖ

కమిషనరువారి కార్యాలయము. హైదరాబాద్-29

నోటీసు దరఖాస్తు నెం MA 44/65 C 3 తేది 10-8-65

హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల 1951 చట్టము సెక్షను 19లోని 29(1) నిబంధన ప్రకారము నోటీసు.

విశాఖపట్నం జిల్లా, విజయనగరం తాలుకా, రామతీర్థం గ్రామ సమీపమున ఎంబరయ్యగుళ్లలోని ఎంబరయ్యగుళ్లు సత్రము యొక్క ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారు విశాఖపట్నం జిల్లా, విజయనగరం కంటోన్‌మెంట్‌లో టి. ఎస్. నెం. 648 లోని బ్లాకు నెంబరు 16, భవనము నెం. 17 గల ఎ. 1—2753 చ. గ. మరియు ఎ1—422 చ.గ.లు గల విస్తీర్ణము గల పాతభవనమును, ఈ క్రింది తెలుపబడిన అనెక్చరులో వివరముగ తెలుపబడిన దానిని చట్టములోని సెక్షను 29 (1) ప్రకారము బహిరంగ వేలములో విక్రయించుటకు గాను ఉత్తర్వులు కోరుతూ దరఖాస్తులు దాఖలు చేసినందున, ఈ విషయములో ఆసక్తిగల వ్యక్తులు తమ ఆక్షేపణలు లేక సలహాలు వ్రాత మూలకముగా 13—9—65 తేదీన గాని లేక అంతకు ముందుగా ఈ కార్యాలయమునకు చేరులాగున పంపవలయును.

పై విషయంగా కమిషనరు వారిచే హిమాయత్‌సాగర్, హైదరాబాద్‌లోని వారి కార్యాలయములో మధ్యాహ్నము 2 గం. లకు విచారణ జరుపబడును.

పై వ్యక్తులు

(ఎ) చేయ దలచిన వ్యవహారము యొక్క లక్షణ : విజయనగరం కంటోన్‌మెంట్‌లో టి. ఎస్. నెం. 648 బ్లాకునెం. 16లో ఎ.1—2753 చ.గ. మరియు ఎ. 1—422చ.గ. లు గల పాతభవనము నెం. 17 గల దానిని చట్టములోని 29 (1) సెక్షను ప్రకారము బహిరంగ వేలములో విక్రయించుట.

(బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తులయొక్క సరియైన వివరములు, అనగా సర్వే నెంబర్లు, విస్తీర్ణము, మునిసిపాలిటీ హద్దులలోగాని లేక మద్రాసు సిటీ హద్దులలోనున్న యెడల వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా.

గ్రామము.	టి. ఎస్. నెం.	బ్లాకు నెం.	విస్తీర్ణము.
ఎంబరయ్య గుళ్ళు	648	16	ఎ. 1—2753 చ. గ.
రామతీర్థం సమీపము.			ఎ. 1— 422 చ. గ.

(సి) పై వ్యవహారము అమ్మకమైనచో రాగల సుమారు మొత్తము రు. 5,000/-

హెచ్ ఆర్. అండ్ సి. ఇ. శాఖ, హైదరాబాద్. (ఎ. పి.) } (సం) జి నారాయణ చెట్టి, కమిషనర్.

విద్యావిషయములు

హోమియోపతి పోస్టుద్వారా చదివి, M.D.H., Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్‌కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి:
Hind Homoeopathic College.
(A. P. M. Sonepat, (P.B.)

తిరుమల తిరుపతి దేవస్థానముల

తిరుపతి

కావలెను

తిరుపతి—తిరుమల—దేవస్థానముల జూనియర్ (ఎలక్ట్రికల్) ఇంజినీర్ ఉద్యోగమునకు తగిన అర్హతలు గలవారి నుండి దరఖాస్తులు 31—8—1965 తేదీనగాని అందుకుముండ. గాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. దేవస్థానములు వారికి చేరునట్లు పంపకోరుచున్నది. దరఖాస్తులందు అభ్యర్థులు తమ వయస్సు విద్యార్హతలు, సాంకేతికార్హతలు, అనుభవము వగైరా తెలుపుకొనవలయును. జీతము స్కేలు: రు.250—15—400. దరఖాస్తులందలుల ఇండియాలో గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో కనీసము బ్యాచులర్ డిగ్రీకాని లేక దానికి సమానమైన డిగ్రీకాని పొందియుండవలెను లేక ఎల్. ఇ. సర్టిఫికేటులో రెండు మొదలు మూడుయేండ్ల వరకు అనుభవం కలిగియుండవలెను. అభ్యర్థులు తమ స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకు తిరుమల లేక తిరుపతికి వచ్చుటకు సిద్ధంగానుండవలెను. మరియు ఉద్యోగమునకు ఎన్నుకొనబడినఎడల వెంటనే చేరుటకు సిద్ధముగా నుండవలెను. ఇప్పుడు సర్వీసులో నుంటున్నవారు తమ దరఖాస్తులను సరియైన మార్గమున పంపుకొనవలెను. 35 యేండ్లలోపు వయస్సు గలవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను. రు. 500/— రొఖము సెక్యూరిటీగా చెల్లించవలె. టి. టి. దేవస్థానముల సర్వీసులో కనీసము మూడు యేండ్లు ఉండగలమని అభ్యర్థి బాండు వ్రాసియివ్వవలెను.

తిరుపతి, 9—8—1965 } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

మూడవఫారము పరీక్ష (కొత్త ఎనిమిదవ తరగతి) పాసైన అభ్యర్థుల మండి, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నందలి ప్రభుత్వఆయుర్వేద మరియు యునానీ కాలేజీలలో ఒకయేడాది కాలము నడువబడు ఆయుర్వేద మరియు యునాని కంపౌండర్ల శిక్షణ పొందుటకై దరఖాస్తులుకోరబడుచున్నవి. అభ్యర్థులు1జులై 1965 నాటికి 16 యేండ్లు నిండినవారుగా నుండవలయును. ఆయుర్వేద కాంపౌండర్ల కోర్సుకు సంస్కృతము తెలిసినవారికిన్ని యునానీ కాంపౌండర్ల కోర్సుకు అరబిక్ భాష తెలిసినవారికిన్ని ప్రాధాన్యత చూపబడును. తెలుగులో ఆయుర్వేద కాంపౌండర్ల కోర్సును, ఉర్దూలో యునానీ కాంపౌండర్ల కోర్సున్ను బోధింపబడును.

పై కోర్సులకు సంబంధించిన అప్లికేషన్ ఫారము మరియు ప్రాస్పెక్టస్‌కు 50 పైసలు రొఖముగా గాని మనియార్డరుద్వారా గాని చెల్లించి ప్రిన్సిపాల్, గవర్నమెంటు, ఆయుర్వేదిక్ కాలేజి, వారి ఆఫీసునుండియు, ప్రిన్సిపాల్, గవర్నమెంటు యునానీ కాలేజి, హైదరాబాద్ వారి ఆఫీసు నుండియు పొందవచ్చును. అప్లికేషన్ ఫారములకు పోస్టేజి స్టాంపులు, పోస్టల్ ఆర్డర్లు అంగీకరింపబడవు.

స్థానిక సంస్థలు, మునిసిపాలిటీలయందు పని చేయుచున్న అభ్యర్థులున్ను, డిపార్టుమెంటుకు సంబంధించిన అభ్యర్థులున్ను నిర్ణీత ఫారములో తమ డిపార్టుమెంటులధికారుల ద్వారా ప్రవేశమునకై దరఖాస్తులు పంపుకొనవలయును.

నిర్ణీత ఫారములో ప్రవేశమునకై పంపబడు దరఖాస్తులు ప్రిన్సిపాల్, గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజి, హైదరాబాద్ లేక ప్రిన్సిపాల్, గవర్నమెంటు యునానీ కాలేజి, హైదరాబాద్ వారిలో ఒకరికి కోర్సు పేరు తెలిపి 31—8—1965 తేదీకి మించకుండా చేరునట్లు పంపుకొనవలయును.

బి హనుమంతారెడ్డి,
స్పెషల్ ఆఫీసర్,
ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు

విజయవాడ వార్తలు

రాజకీయ పార్టీగా చెప్పతగ్గది కాంగ్రెసు పార్టీయే

శ్రీ వష్‌బరన్ వివరణ

విజయవాడ, ఆగస్టు 13: "అమెరికాలో స్థుటేనుండో జాతీయ స్థాయిలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు పని చేస్తున్నాయి. భారత దేశంలో అఖిలభారత స్థాయిలో రాజకీయ పార్టీగా పరిగణింపబడలేగింది ఒక్క కాంగ్రెసు పార్టీయే" అని విన్న సాయంకాలం మెడికల్ అసోసియేషన్‌హాలులో ఇండియన్ కౌన్సిలు ఆఫ్ వరల్డు అఫేర్సు' అధ్వర్యాన ఏర్పాటు చేయబడిన సమావేశంలో మద్రాసులోని అమెరికన్ కాన్సులేటు కార్యాలయంలోని వైస్ కౌన్సిలు శ్రీ జాన్. ఎల్. వాష్‌బరన్ ప్రకటించారు. రాజకీయ పార్టీఅయిన కాంగ్రెసు స్వాతంత్ర్య ఉద్యమాన్ని కూడ నిర్వహించిన పార్టీ కావటంతో ఆ పార్టీకి, పార్టీ నాయకులకు దేశ ప్రజలమీద అమితమైన ప్రభావం ఉండటం సహజం. అని కూడ ఆయన అన్నారు. అయితే కోర్టు హాలులో ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీటోపి ధరించిన స్వాతంత్ర ఉద్యమ నాయకుల చిత్రపటాలను ప్రదర్శించటం అమెరికాలోని రాజకీయ ప్రభావంలో పెరిగిన ఈ బోంట్లకు విపరీతంగా కన్పిస్తాయి అన్నారు.

ఈ సభకు డా. బి. రంగారావు అధ్యక్షత వహించారు. శ్రీ పాటిబండ్ల సుందరరావు స్వాగతం పలికారు. రిపబ్లికన్ డెమ్యాక్రటిక్ పార్టీలు కాక అమెరికాలో యింకా అనేకం పార్టీలు ఉన్నా అవన్నీ చిల్లర పార్టీలే. జాతీయ స్థాయిలోని అన్ని ప్రభుత్వ ఎన్నిక సంస్థలలో వాటికి ప్రాతినిధ్యం ఉండదు. అలాగా భారత దేశంలో అనేకం చిల్లర పార్టీలు ఉన్నా అవన్నీ యింకా జాతీయ స్థాయి అందుకోలేక్లలేదు. అన్నారు. భారత దేశంలోని ప్రతి పక్షాలను అమెరికాలోని ప్రతిపక్ష పార్టీకి దగ్గిర సామ్యము, సన్నిహిత్యము, ఉన్నాయన్నారు. శ్రీ ఎం. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

శ్రీ ఎస్. గోపాలన్‌కు వీడ్కోలు

విజయవాడ, ఆగస్టు 11 : విజయవాడ ప్రణాళిక సమాచార వేదిక అధ్వర్యాన జాతీయ పొదుపు ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎస్. గోపాలన్‌కు వీడ్కోలు వారిస్థానే వచ్చిన శ్రీ రంగనాథరావుకు స్వాగతం చెప్పేందుకు సభలు జరిగాయి.

రాష్ట్ర సమాచార కేంద్రంలో జరిగిన యీ సభకు సమాచార వేదిక అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఇ. బలరాం. భుజంగరావు, ఈశ్వరరెడ్డి మొదలగువారు ప్రసంగించారు. అతిథులు యిద్దరూ తమకు చేసిన గౌరవానికి కృతజ్ఞత తెలిపారు. రాష్ట్ర సమాచారకేంద్ర అసిస్టెంటు డైరెక్టరు శ్రీ బి. పర్వతాలరావు స్వాగతం పలికారు. కుమారి వెంకటలక్ష్మి వందన సమర్పణ చేశారు.

విజయవాడ (ప్రయివేటు) ఎలక్ట్రికల్ వర్కర్ల

తీర్మానాలు

విజయవాడ, ఆగస్టు 16: ఇక్కడ శ్రీ బంగారుదుర్గారావు అధ్యక్షతన జరిగిన విజయవాడ(ప్రయివేటు)ఎలెక్ట్రికల్ వర్కర్సు అసోసియేషన్ సమావేశంలో ప్రభుత్వ లైసెన్సింగ్ బోర్డు అధికారులు ఆంధ్ర ప్రాంతంలో పర్యటించేటప్పుడు ఆంధ్ర ఏరియా సెంట్రల్ కమిటీ వారికి తెలియజేయవలసిందిగా కోరుతూ ఒక తీర్మానం చేశారు. లైసెన్సింగుబోర్డు అధికారులు పర్యటించే ప్రతి ప్రాంతంలో ప్రయివేటు ఎలెక్ట్రికల్ వర్కర్సు ఏర్పాటు చేసే సమావేశంలో లైసెన్సింగు విధానాన్ని గూర్చి వివరీకరించమని కోరుతూ మరో తీర్మానం చేశారు. బోర్డు వర్కర్లు మధ్య సహకారం ఏర్పడి ప్రభుత్వ పద్ధతులు అవలంభించటానికి సమస్యలు పరిష్కరించటానికి అప్పుడు వీలౌతుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

—:o:—

విజయవాడ, ఆగస్టు 13 : విజయవాడ మూగ వర్తకుల సంఘానికి శ్రీయుతులు సాదీగర్ కనకయ్య (అధ్యక్షులు), అబ్దుల్ ఖాదర్‌సాహెబ్ (ఉపాధ్యక్షులు), మహమ్మద్ దస్తగిరి (కార్యదర్శి), పి. సత్యారావు (సంయుక్త కార్యదర్శి), ఎం. ఎ. రహిమాన్ (కోశాధికారి)గా కొత్తగా ఎన్నికయ్యారు.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు కాని "మా కేవ్‌లంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని కెంట్రుకలే ఎదుగును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు 10/-
Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రికి, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మ్యూన్ వెండర్లు కావలెను.

ఊరు:	జిల్లా :
నాగపూర్	— నాగపూర్
తాడేపల్లి	— పశ్చిమగోదావరి

మేనేజరు ఆంధ్రపత్రిక

రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశ రక్షణకు ఆంధ్ర ప్రజల దీక్షా కంకణం

విజయవాడ, ఆగస్టు 17 :

రాష్ట్రంలో వాడివాడల 18 వ స్వాతంత్ర్యదినోత్సవం సమధికోత్సాహంతో జరుపుకున్నారు అనేకచోట్ల జరిగిన సభలలో దేశరక్షణకు ప్రజలు శపథం తీసుకున్నారు

విజయవాడలో శ్రీ దుర్గా ఫార్మసీ వారు జరిపిన స్వాతంత్ర్య వేడుకల సందర్భమున జాతీయ జండాను విజయవాడ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ బి. యస్. లాన్ గురవేశారు. డాక్టర్: కె. వి. యస్. అవధానులు స్వాగతం చెప్పారు.

శ్రీ కవిరాజమోహన్, విద్యాకేతన్ శ్రీ యస్. వి. యల్. నరసింహంగార్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారి పరిపాలనను హర్షిస్తూ అభినందించారు.

రాజమండ్రి

ఎట్టణంలోని హోంగార్డు దళాలు మహిళా విభాగం సహా పురవీధులలో పూరేగింపు జరిపారు.

ఆయా ప్రభుత్వ కార్యాలయాల స్థానికాధిపతులు జాతీయ పతాకోత్సవాలు జరిపారు.

పురపాలక భవనంపై ప్రత్యేకాధికారి శ్రీ ఆర్లాల్, సబ్రహ్మణ్యేశ్వరాలయంలో నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పలుమూరి పోతరాజు, వీరేశలింగం పుర మందిరంలో శాసన సభ్యుడు శ్రీ పాతుల వీరభద్రరావు, తుమ్మలావ గాంధీ విగ్రహం వద్ద ప్రజా పార్టీ ప్రముఖులు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరావు, దేవత శ్రీరామమూర్తి స్మారక గ్రంథాలయం వద్ద శ్రీ క్రొవ్విడి లింగరాజు, మేదరపేట మున్సిపల్ స్కూలు వద్ద శ్రీ మంచి రాజు చంద్రశేఖరం, విసియదార్ల సహకార విక్రయ సంఘం వద్ద అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు బాపిరాజు, కాస్మొపాలిటన్ క్లబ్బులో అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు బాపిరాజు, దేవీ చౌకు యువజన కాంగ్రెసు అధ్యర్యాన శ్రీ తోట చినఅప్పారావు అధ్యక్షతను సభలు జరిగాయి. శ్రీ మారిన విద్యాసాగర్ పాపాజీ రావు మున్సిపల్ కాలనీలో శ్రీ పానుగంటి తమ్మన్న అనే కార్మిక నాయకుడూ, పట్టణ వాణిజ్య మండలిలో అధ్యక్షుడు శ్రీ కొత్త సీతారామస్వామి శేషయి మెట్ట రజక సంఘ అధ్యర్యాన శాసన సభ్యుడు శ్రీ పాతుల వీరభద్రరావు జాతీయ పతాకారోహణోత్సవం జరిపారు. (స్వ. వి)

* * *

రాజమండ్రి పట్టణ కాంగ్రెసు—మండల కాంగ్రెసు సంఘాలు యువజన కాంగ్రెసుల ఆధ్వర్యాన, శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో మొన్న సాయంత్రము, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పలుమూరిపోతరాజు అధ్యక్షతను, భారత స్వాతంత్ర్య 18 వ వార్షిక దినోత్సవ సభ జరిగింది. సభాధ్యక్షులు శ్రీ పోతరాజు, శాసన సభ్యుడు శ్రీపోతుల వీరభద్రరావు, శ్రీ మంచిరాజు చంద్రశేఖరం, శ్రీ ఎనుముల వెంకన్నదొర, వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ దారి సుబ్బారావు, శ్రీ పటావేని తమ్మేశ్వరరావు, కార్మిక నాయకుడు శ్రీ ముట్నూరి పోమ సుందరం, ప్రభృతులు ఈ 18 సంవత్సరంలో అమలు జరిగిన దేశాభ్యుదయ కార్యక్రమాలూ పరిపాలనా వ్యవస్థను గురించి వివరిస్తూ ప్రసంగించారు.

బందరు

పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్రీ డబ్ల్యు, పి. దేశాపాండే జాతీయ పతాకం ఎగుర వేశారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అధికారి శ్రీ భమిడిపాటి జగన్నాధరావు, పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ విన్నకోట వెంకటస్వామినాయుడు, హిందూ కళాశాల హయ్యర్ సెకండరీ పాఠశాలలో శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు, పతాకావిష్కరణ జరిపారు.

రోడ్డు రవాణా సంస్థ, వై. యం. సి. ఏ., సివిల్ ఇంజనీరింగు కళాశాల, జార్జి కార్నేషన్ హైస్కూల్, సెంట్‌మేరీ విద్యా సంస్థలు, అనేక పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ఈ ఉత్సవాలు జరిపి పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టాయి. తాలూకాఫీసు వద్ద పేదలకు అన్నదానం జరిగింది. పోలీసు మైదానములో కలెక్టరు శ్రీ అంజద్ అలీఖాన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, రిజర్వు పోలీసుల వందనం స్వీకరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగించారు. పిల్లలకు మిఠాయిలు పంచారు. రాత్రికి కలెక్టరు కార్యాలయంలోని ఆరు బయట థియేటరులో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తాడేపల్లి వారి ధర్మ సత్రంలో స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు 4వ వార్షిక ఉచిత భోజనాల ఉత్సవం ఆర్. డి. వో. శ్రీ యన్. మదనమోహనరెడ్డి అధ్యక్షతను జరిగింది. జై హింద్ హయ్యర్ సెకండరీ పాఠశాల 18వ వార్షికోత్సవంతో స్వాతంత్ర్య దినోత్సవం జిల్లా వైద్యాధికారి డా. యం. పి. శర్మ అధ్యక్షతను జరిగింది. శ్రీమతి పార్వతి శర్మ బహుమతులు పంచారు శ్రీ కాశీపట్నపు నరసింహమూర్తి (కమిటీ అధ్యక్షులు) స్వాగతం చెప్పారు.

పెడనలో సమితి జూనియర్ బేసిక్ బాలుర పాఠశాలలో 6వ తరగతికి, బంగారు సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి)

కొవ్వూరులో

18 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కొవ్వూరులో అన్ని పాఠశాలల విద్యార్థులు పురవీధులగుండా పూరేగింపు జరిపారు. శ్రీ కె. వెంకటశివయ్య (రివిన్యూ డివిజనల్ ఆఫీసరు) తాలూకాఆఫీసులో జండా ఎగురవేశారు.

సాయంకాలము 6 గంటలకు జిల్లాపరిషత్ హైయ్యరు సెకండరీ స్కూలులో జరిగిన బహిరంగ సభా సందర్భములో కీర్తిశేషులయిన స్వాతంత్ర్యయోధులు వేమూరి రామకృష్ణారావు, తనివారపు సుబ్బారావు, బొడ్డిపల్లి వెంకట లక్ష్మీనరసింహం, రెచ్చా ప్రగడ మందేశ్వరశర్మగార్ల ఛాయా చిత్రములను వేదికపై పెట్టారు.

ఈసందర్భములోనే స్వాతంత్ర్య సమరములో పాల్గొన్న శ్రీయుతులు ముదుగంటి జగన్నశాస్త్రి, కేశిరాజు వెంకట నృసింహ అప్పారావు (సంస్కృత కళాశాలాధ్యక్షులు) అడ్డాల అరవాల రాజాగార్లకు దుశ్శాలు వలిచ్చి సన్మానించారు.

శ్రీయుతులు ముదుగంటి జగన్నశాస్త్రి, అడ్డాల అరవాలరాజు, కేశిరాజు వెంకట నృసింహ అప్పారావు, ఎ. వెంకటప్పయ్య, ప్రధానోపాధ్యాయులుగారలు ప్రసంగించారు.

దేశ భక్తి గేయములు, బుద్ధ కథ, భరత నాట్య ప్రదర్శనము, హిందీ పాటలపోటీలు జరిగినవి. వాటిలో నెగ్గిన వారికి శ్రీమతి కె. నాగభూషణమ్మా శివయ్య బహుమతులు పంచిపెట్టారు.

ఈ సభకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరులధ్యక్షత వహించిరి.

తహసిల్దారు శ్రీ కె. రాజారావు అభివందనములతో సభ ముగిసింది. (స్వ.వి.)

పాలకొల్లులో

18 వ స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున పాలకొల్లు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీచోడగిరి వెంకట్రావు జండా చౌకపద్ద సభ ఏర్పాటు చేసినారు. డాక్టర్ ఎ. పి. గోపాలం జాతీయ జండాను ఎగురవేసినారు. సభానంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

జిన్నూరులో

18 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున హైస్కూలు ఆవరణలో పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఉద్దరాజు సూర్యరాజు జాతీయ జండాను ఎగురవేశారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలెనని పలువురు వుపన్యసించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. కనక భూషణం అభివందనములు తెలియజేశారు. తదుపరి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6; రా॥ 9.]

గురువారం, ఆగస్టు 19

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 బి. రాజలక్ష్మి 5 సంగీతజ్ఞ 8.30 విజయవాడ వరె.

మ. 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 స్త్రీలకు 1.30 చిత్రసీమ 2.20 అంజనీ బాయ్ లోలేకర్ .

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 6.00 పద్యపఠనం 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయక విషయాలు 7.15 వికాసాలు 7.30 చతురంగం 9.30 రుక్మిణీ కళ్యాణం 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)
సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 ఎ వరె.

మ. 12.30 ఎ వరె 1.00 బి. రాజలక్ష్మి 2.10 బి. రాజలక్ష్మి.

సా. 5.30 ఎ వరె 8.30 వీణ, విలయ విద్వాంసుడు 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీతజ్ఞుణ 7.45కొమ్మూర్ షేక్‌షిలార్‌సాహెబ్ 8.30 క్షేత్రయ్యపదాలు మ. 12.05 గానమధు 12.15వార్తలు—న్యాయాలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 జంధ్యాల సత్యనారాయణమూర్తి 1.30 లలిత సంగీతం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలవిహార్6.00 పద్యపఠనం 6.15 ప్రాంతీయవార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయక విషయాలు 7.15 విశేషాలు 7.30 చతురంగం 7.45 కర్నాటకసంగీతం 8.00 జంధ్యాలసత్యనారాయణమూర్తి 8.45 వాద్యబృందం 9.30 రుక్మిణీ కళ్యాణం 10.35 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.30 మంగళగానం 6.40 తుదిప్పాడల్‌గల్ 6.55 అరుల్‌వాక్కు 7.00 మెల్లిశై 8.00 మధుర గీతం.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 ఫిల్మ్ సంగీతం 1.30 రికార్డ్ సంగీతం

సా. 5.30 కుంభకోణం సోదరులు 6.05 ప్రాంతీయ పెయిదిగల్ 6.15 శెయిదికురిప్పుగల్ 6.20 ఫిల్మ్‌సంగీతం 7.00 చిత్రగానం 7.30 గ్రామస్థులకు 8.00 తేవారం 9.00 ఎస్. పద్మ 9.30 సంగీతామృతం ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

(211.3 మీ)

ఉ. 6.30 ఎ వరె 7.15 సంగీతమంజరి

మ. 1.00 మహిళా మండలి 2.00 మధుర గీతం .

సా. 6.05 ఎ వరె 6.20 స్థానికప్రకటనలు 6.35 ఎమ్. బాలకృష్ణ అయ్యర్ 7.15 మోసాల మోహనరావు (నాటిక) 7.45 గీతమాలిక 9.30 కవిగోష్ఠి 10.00 ఎ వరె 10.35 ప్రసారసమాప్తి.

—:o:—

జమ్మూలో పాక్ వ్యతిరేక ప్రదర్శన

జమ్మూ, ఆగస్టు 16: కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను నిరసిస్తూ వివిధ మతాలకు చెందిన విద్యార్థులు నేడిక్కడ ఇదివరకు ఎన్నడూ జరుగనటువంటి ప్రదర్శనను జరిపారు. పాక్‌వ్యతిరేక నినాదాలను యిస్తూ నగర వీధులలో ఊరేగించారు.

ఉస్మానియా విద్యార్థుల సమ్మె విరమణ

ముఖ్యమంత్రి మధ్యవర్తిత్వం ఫలితం

హైదరాబాద్, ఆగస్టు 16—ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శాసన సభ్యుడు, సెనేట్

రైలు బ్రిడ్జికింద 2వ సబ్‌వే జనవరి 26న ప్రారంభం

డివిజనల్ ఇంజనీరింగ్ శాఖ అధికారి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 17 : విజయవాడ రైల్వే బ్రిడ్జికింద నిర్మింపబడుతున్న రెండవ సబ్‌వే (రోడ్డు) 1966 జనవరి 26 వ తారీఖు లేదా రిపబ్లిక్ దినోత్సవానికి ప్రారంభంకాగలదు అని యీ సాయంకాలం మున్సిపల్ చైర్మన్ చేంబర్సులో పట్టణ అభివృద్ధి సమస్యలు చర్చించేందుకు చైర్మన్ ఏర్పాటు చేసిన అధికార, అనధికార ప్రముఖుల సభలో సౌత్ డివిజన్ ఇంజనీరు శ్రీ రామారావు ప్రకటించారు. ఈ సబ్‌వేకు డా. కె. ఎల్. రావు సబ్‌వే అని నామకరణం చేస్తామని చైర్మన్ శ్రీ కుర్మాన్ ప్రకటించారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు లోపుకి రావాల్సిన పంపుసెట్లు లేట్ వచ్చి పట్టణానికి అదనంగా 50 లక్షల గాలన్ల మంచినీరు సమకూర్చేటానికి ఏలూరులోని యీ సమావేశంలో సౌత్ రైల్వే ఇంజనీరింగ్ శాఖాధికారి ప్రకటించారు. ఇప్పటికి 1 పంపు సెట్టు మాత్రమే వచ్చింది, మరో 5 సెట్లు రావలసి వున్నవని ఆయన ప్రకటించారు.

మున్సిపాలిటీ తరపున కార్యదర్శి శ్రీ బి. రవీంద్రనాథ్ నీటిసరఫరాయోజకింద యిప్పటికి 43.88 లక్షల రూపాయలు చెల్లించామని సమాధానం చెప్పారు. ఇంకా 24 లక్షల రూపాయలు బాకీవున్నారని సౌత్ రైల్వే ఇంజనీరింగ్ అధికారి వాదించారు.

దక్షిణాది బియ్యం మండలం

పునరుద్ధరణ సాధ్యం కాదు : శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : బియ్యానికి పెరిగిన ధరల నివారణకు దక్షిణ మండలం పద్ధతిని పునరుద్ధరించడానికి పరిస్థితులు అనుకూలంగా లేవని ప్రభుత్వం భావించినదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంలో రాశారు.

శ్రీ మహమ్మద్ కోయా, తదితరుల ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, గత సంవత్సరం అక్టోబర్ నెలకు ముందున్న దక్షిణ బియ్యం మండలాన్ని పునరుద్ధరించాలని కేరళ ఆహార సలహా సంఘం తన అభిప్రాయం వ్యక్తంచేసిందన్నారు.

చెరకు భూములపై పన్ను హెచ్చింపు

పునర్విమర్శ చేయాలని శాసన సభ్యుల సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : ఈవారం శాసనసభలో ప్రభుత్వసభ్యులూ, ప్రతిపక్షసభ్యులూ దాదాపు అందరూ ఆంధ్రలో చెరకు సాగు భూములపై హెచ్చించే పన్నును వ్యతిరేకిస్తూ ప్రభుత్వం ఈ విషయంలో పునర్విమర్శ చేయాలని కోరారు.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూనిస్టు) చెరకు భూములపై ఆంధ్ర ప్రాంతంలో పన్ను పెంచితే చాల బాధాకరం అవుతుందన్నారు.

శ్రీ పి. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ ఈ బిల్లు వల్ల రైతులకు లాభం హెచ్చుగా కలుగుతుంది. గనుక పన్ను పెంచరాదన్నారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర పక్షం) ఈ పన్ను పెంచితే రైతులు భూములు అమ్ముకోవలసిన స్థితి వస్తుందన్నారు.

శ్రీ పి. గున్నయ్య (కాం) ఈ పన్ను వల్ల పది తరగతుల రాయి రైతులపై పన్ను పడుతుందని, ఈ పన్ను వేస్తే తమకు వచ్చే పబ్లికల్లో పట్టి పెట్టెలు వస్తాయన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎస్. డి.) తెలంగాణాలో తగ్గించవలసిన పన్నులు ఆంధ్రకు కూడా వర్తింపచేయడం సంతోషదాయకమన్నారు.

శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్య, శ్రీ పి. వి. రమణ (కమ్యూనిస్టు) కూడా బిల్లుపై ప్రతిపాదించారు. శ్రీ మాధవరెడ్డి బిల్లును బలపరిచారు.

శ్రీ వానిలాల (ఇండిపెండెంట్) మాట్లాడుతూ విన్న గాక మొన్న భూమి పెంచి పన్నులు పెంచడం బాగుండ లేదన్నారు.

శ్రీ తాళ్లపల్లి వెంకటరత్నం (కాం) మాట్లాడుతూ ప్రస్తుత దిగుబడి గల చెరకు భూములపై పన్ను పెంచడం తగదని, వంట్రిగాలు పెట్టుట పునర్విమర్శ చేయవలసి ఉన్నదని కోరారు. తెలంగాణాలో రేట్లు తగ్గించాలని అన్నారు.

శ్రీ జి. సీతారామయ్య (కమ్యూనిస్టు) మాట్లాడుతూ బిల్లును వ్యతిరేకించారు. దాని ప్రజాభిప్రాయమును పంపాలని అన్నారు.

శ్రీ కె. రాజమల్లు (కాం) బిల్లును బలపరుస్తూ ఆంధ్రలో పన్నులు చేయవలసినదని, వారికి దండిగా లాభాలు వస్తున్నాయని కాంగ్రెస్ పక్షం చెరకు రైతుల పై ఆధారపడిలేదన్నారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ఈ బిల్లును వ్యతిరేకిస్తూ, బడ్జెట్ సమావేశం అయినందున పన్నులు వేయడం సరియైనది అయినదన్నారు.

ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపివేయాలనీ, పంపడానికి ఒకటిగా కుదిరితే, బాగుండలేదని అన్నారు. అంతలో సభ రేపు ఉదయం 8—30 వరకు వాయిదా వేశారు.

లోహియా విడుదల సమస్య

బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియాను నిర్బంధంనుంచి ఎందుకు విడుదల చేయకూడదో తెలియజేయమని బీహార్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నేడు నోటీసు జారీ చేసింది.

లోహియా అరెస్టును, జేలర్నుగా నిర్బంధం ప్రకారం నిర్బంధాన్ని సవాలు చేస్తూ డాక్టర్ లోహియా దాఖలు చేసిన హేబియస్‌కార్పస్ పిటిషన్ పై ఆగస్టు 24 వ తేదీన విచారణ జరపాలని కోర్టు నిర్ణయించింది.

డాక్టర్ లోహియా ఆగస్టు 9 వ పొద్దులో అరెస్టయారు. ఆయనను పాటలీపుత్ర సెంట్రల్ జైలులో వుంచారు. కేసు విచారణ జరిగే రోజున డాక్టర్ లోహియా కోర్టుకు హాజరు కావడానికి అనుమతి ఇవ్వాలని కూడా కోర్టు ఆదేశించింది.

దేవాదాయ బిల్లు

శాసన మండలిచే సమిషి పరిశీలక సంఘానికి నివేదన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్ దేవాదాయ బిల్లును ఉభయసభల సమిష్టి పరిశీలక సంఘానికి పంపడానికి శాసనమండలి వారు ఇవాళ రాత్రి అంగీకరించారు.

శాసనసభనుంచి ఉన్న 21 మందికి తోడు పరిశీలక సంఘంలో శాసనమండలినుంచి శ్రీయులు అక్కంకోటయ్య, (కాం) ద్రోణంరాజు లక్ష్మీనారాయణమ్మ, మేడూరు సుబ్బయ్య, వి. రింగయ్య, కె. రామచంద్రారెడ్డి, ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, చిట్టూరు సుబ్బారావు వారు ఏడుగురు పరిశీలక సంఘంలో ఉంటారు.

న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చర్చకు సమాధానం ఇస్తూ, చట్టంలో ఉన్న లోపాలను సర్దుపాటు చేసి, సమగ్రస్థితం చేయడమే ప్రభుత్వ లక్ష్యమనీ, ఈ సవరణను గూర్చి ఆదిలోనే అనుమానాలు బయల్దేరడం సబబుగాదనీ చెప్పారు. ఈ బిల్లు ఆలస్యపాటి వారు తయారు చేయించారనీ వాళ్ళ లేకపోవడం విచారకరమనీ అన్నారు. ఈ బిల్లు ద్వారా హిందూ మతాన్నే మరమ్మతు చేస్తామని భావం గాదనీ, అందుకు ఇది ఒక మెట్టు మాత్రమేనని అన్నారు.

మంత్రులను తెలుగులో అనువదించడం సబబుగాదన్నారు. దేవాలయ భూములు, రైతుల హక్కులగూర్చి మధ్యమార్గం ఆలోచిస్తున్నా రన్నారు.

దేవాలయ నిధులు సద్వినియోగమయ్యే విధంగా చట్టాన్ని గట్టిగా అమలుచేయాలనీ, దుర్వినియోగం చేసేవారిని తీవ్రంగా దండించాలనీ, దేవాలయ బిల్లుపై మాట్లాడుతూ, పలువురు సభ్యులు నేడు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షస్థానంలో వున్నారు.

న్యాయశాఖామంత్రి శ్రీ నరసింహారావు ముఖ్యమంత్రి తరపున బిల్లు ఉద్దేశ్యాలను వివరిస్తూ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను సమన్వయం చేయడమే దీని ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

శ్రీ కూర్మాచార్యులు (ఇండి) దేవాలయాల నిధులతో వేద సంస్కృత పాఠశాలను నిర్వహించాలనీ, కట్టుబాటుగా నిధులను వ్యయం చేయాలనీ అన్నారు.

శ్రీ అక్కంకోటయ్య (కాం) భద్రాచలం దేవాలయం పునరుద్ధరణకు కొంత ఋణాన్ని చేసి పని పూర్తిచేయా అన్నారు. దేవస్థానాలు దేవుడికే ఉండాలనీ, పూజారులకు సరియైన శిక్షణ యివ్వాలనీ తెలిపారు.

శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీనారాయణమ్మ (కాం) విజయవాడలో కనకదుర్గ దేవాలయ నిధులతో ఒక స్త్రీల కళాశాలను స్థాపించాలనీ కోరారు.

భారత చౌకీలపై పాక్ కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

ఎదురవేసినా పాకిస్తానీయులు లెక్కపెట్టకుండా కాల్పులు కొనసాగించారు. భారతీయ దళాలు ఎదురు కాల్పులు జరపడంవల్ల పరిస్థితి పరిశీలించడానికి ఎలాంటి ప్రమాదం వాటిల్లలేదు.

అఖ్నూర్‌రంగంలో ఆగస్టు 14 వ తేదీన భారతీయదళాలు కశ్మీర్‌లో కాల్పులు జరపగా పాకిస్తానీయులు అక్కడ మన్నతగిన మెషీన్‌గన్ బంకర్ నిర్మించినట్లు తేలింది. అంతకుముందు నిర్విరామంగా కాలుస్తున్న పాకిస్తానీయులను ఎదిరించడంకోసం భారతీయ దళాలు ఈ చర్యకు దిగాయి.

సుర్మాన్‌గ్రంగంలో పాక్ అతిక్రమణదారుల బృందం మూడు గ్రామాలపై కాల్పులు జరుపుతున్నట్లు ఆగస్టు 14 వ తేదీన కొంతమంది గ్రామస్థులనుచ్చి మన భద్రతా దళాలకు ఫిర్యాదు చేశారు. దీనిపై భద్రతా దళాలు ఆ ప్రాంతానికివెళ్ళి అతిక్రమణదారులతో తలపడగా 15 మంది దుండగులు మరణించారు. మిగిలినవారు పారిపోయారు.

భద్రతాదళాలనష్టాన ఒక సైనికుడు మరణించడం, నలుగురు గాయపడడం జరిగింది.

జమ్మూలో 144 వ సెక్షన్

జమ్మూ, ఆగస్టు 17 : జిల్లామేజిస్ట్రేటు నేడు జమ్మూనగరంలో 144 వ సెక్షన్‌ను విధిస్తూ, ఉత్తరువు చేశారు. ఇది రెండు నెలలపాటు అమలులో వుంటుంది. పరిస్థితి పట్టణాలయిన ఆక్నూరు, రణబీర్ సింగ్‌పురా, శాంబాలో కూడా 144 వ సెక్షన్‌ను విధించారు.

తిత్వాల్ రంగంలో తిరిగి దాడి

శ్రీనగర్‌కు 120 మైళ్ళ దూరంలోవున్న తిత్వాల్‌రంగంలో పాకిస్తాన్ సాయుధదళాలు గురువారం రాత్రి భారతీయ దళాలపై కొత్తగా దాడిని జరిపాయని, భారీఫిరంగులను, మర్టారులను, తేలికరకం మెషీన్‌గన్లను పాకిస్తానీలు ఉపయోగించారని అధికార ప్రతినిధి వెల్లడించారు.

భారతీయ దళాలు ఎదురు కాల్పులు జరపడంతో పాకిస్తానీలు నేటి ఉదయానికి తమ కాల్పులను నిలిపివేశారు.

కాశ్మీర్‌లోయలోని వాయువ్యప్రాంతంలో పాక్ అతిక్రమణదారులకు, భద్రతాదళాలకు రెండు చిన్నసంఘర్షణలు జరిగాయి. శత్రువుకు చాలానష్టం కలిగింది.

'అతిక్రమణదారులకు కాశ్మీర్ భాష రాదు'

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : కాశ్మీర్‌లోకి ప్రవేశించిన పాకిస్తాన్ అతిక్రమణదారులకు కాశ్మీరీభాష తెలియదని కాశ్మీర్ సమాచార శాఖామంత్రి శ్రీ ఎ. ఎం. అరాక్ నేడిక్కడ చెప్పారు.

అతిక్రమణదారులకు, కాశ్మీరీలకు పోలిక లేదని, వాళ్లు పంజాబ్‌కుచెందినవారుగా కన్పిస్తున్నారని ఆయన అన్నారు.

చంద్రుని 2 వ వేపు 'మహాద్వీపం' ఉనికి

నూర్మ్బర్గ్, ఆగస్టు 16 : ఇంతవరకు అగోచరంగావున్న చంద్ర మండలం అవతలి పార్శ్వంలో ఒక "మహాద్వీపం" (ఖండం) ఎన్నో పందల అగ్నిపర్వత బిలాలు వున్నాయని సోవియట్ యూనియన్ ప్రచురించిన రోదసిలో రష్యా ప్రజేక్టైల్ స్వయం చోదిత అంతరిక్ష స్థావరం జోండ్—3 తీసిన ఛాయాచిత్రాలవల్ల యిది చెప్పడం సాధ్యమైంది.

అంతేకాదు, యీ మహాద్వీపంతో పాటు, చంద్ర మండలంలో అవతల అంచు ఇంచుమించు నిర్మానుష్యంగా ఉన్న రెండు సముద్రాలు కూడా సోవియట్ యూనియన్ శాస్త్రజ్ఞులు గుర్తించ గలిగారు. ఈ జోండ్—3 పంపిన ఛాయా చిత్రాల ద్వారా రెండు సముద్రాల మధ్య ఒక పర్వత శ్రేణి ఉన్నట్లు కన్పిస్తున్నట్లు కనుగొన్నారు.

గత నెల, జోండ్—3 తీసిన ఛాయా చిత్రాల తొలి వివరాలు టాస్ నేడు ప్రకటించింది. 1959లో సోవియట్ యూనియన్ చంద్ర మండలం అవతలి వేపు ఛాయా చిత్రాలను తీయ గలిగింది. బహుశా జోండ్—3 తీసిన ఛాయా చిత్రాలను కూడా రష్యా నేడు విడుదల చేయ గలదు.

ఈ చంద్రా పరితల "ఖండం" చంద్ర మండలి ద్వితీయ పార్శ్వపు ఉత్తర భాగంలో ఉన్నది. ఇది మనకు కనిపించే చంద్ర మండల ముఖ "భాగంలో గల" "దక్షిణ ఖండం" కన్నా బాగా పెద్దది అని డా. యూరో లుప్‌స్కీ ప్రకటించారు.

ఈ ఛాయా చిత్రాలను 20 లక్షల కిలోమీటర్ల (1240,000 మైళ్ళు) దూరం నించి జోండ్—3 భూమికి ప్రసారం చేసింది, కాని పరిశోధనలకు ఇవి విస్పష్టంగానే ఉన్నాయి. ఇంకా ఎత్తు నుంచి కూడా చిత్రాలను ప్రసారం చేసుకొనవచ్చు అని రష్యన్ శాస్త్ర పరిశోధకులు శ్రీయారీ అన్నారు.

ఒక్కో చిత్రం భూమిని చేరడానికి 34 నిమిషాలు పట్టింది. ఒక పోటోలో సుమారు 50 లక్షల చ. కి. మీ.లు లేదా 19 లక్షల చ. మైళ్ళ మేర పడ్డది. ఈ మేరలో 580 అగ్ని పర్వత బిలాలు దృగ్గోచర మవుతున్నాయి.

ఇందులో 4 అగ్ని పర్వతాలు దాదాపు 124 మైళ్ల వెడల్పు గలిగి ఉన్నాయి. 20 దాకా సుమారు (62 నుంచి124) మైళ్ల వెడల్పు గలవి ఉన్నాయి. మిగతా వాటికి కనీసం అరవంద అగ్ని పర్వత బిలాలు 21—62 మైళ్ల మధ్య వెడల్పు కలిగి ఉన్నాయి.

రష్యా జలాంతర్గాములు

(1 వ పేజీ తరువాయి)

త్యం అవిధమైన అభ్యంతరం ఏమీ తెల్పలేదని శ్రీ చవాన్ వివరించారు.

రష్యానుంచి భారత్ జలాంతర్గాములు కొనుగోలు చేసే విషయమై బ్రిటన్ వ్యతిరేకత గురించి (బ్రిటిష్ పత్రికలలో వచ్చిన వార్తలవల్ల, అది. భారత్ సార్వభౌమాధికార హక్కులలో జోక్యం చేసుకున్నట్లుతద? అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు,

బ్రిటిష్ పత్రికలలో వచ్చిన వార్తలవట్ల తాను ఆశ్చర్యపడ్డానని, 'మనకు అందిన అధికారపూర్వకమైన సమాచారంవల్ల బ్రిటిష్ ప్రభుత్వం నుంచి అటువంటి వ్యతిరేకతలేదని శ్రీ చవాన్ చెప్పారు,

బ్రిటన్, అమెరికాలు భారత్‌కు జలాంతర్గాములు సరఫరా చేసేందుకు తిరస్కరించి, పాకిస్తాన్‌కు సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్న విషయం వాస్తవమేనా? అని శ్రీ వాజపేయి ప్రశ్నించారు.

భారత్ జలాంతర్గాముల కోసం బ్రిటన్, అమెరికా, రష్యాలలో వాకబు చేసినప్పుడు, సరఫరా సౌకర్యం వంటి ప్రధానాంశాలతో సహా అనేక విషయాలు పరిశీలించవలసిఉందని శ్రీ చవాన్ తెల్పారు.

రష్యన్ జలాంతర్గాములకు చెల్లించవలసిన ధర విషయం సంప్రతింపులు జరుగుతున్నాయని రక్షణమంత్రి వివరించారు.

మరి కొన్ని ప్రశ్నలకు శ్రీ చవాన్ బదులు చెబుతూ, క్షణాసరాలు గాను బ్రిటన్ లోగడ భారత్‌కు ఒక జలాంతర్గామిని యిచ్చిందని అన్నారు.

జలాంతర్గాములు ఉత్పత్తి చేసేందుకు భారత్‌కు ప్రస్తుతం సౌకర్యాలు లేవని, కొంత కాలంలో మనం ఆ రకమ రాగలదని తాను భావిస్తున్నానని శ్రీ చవాన్ శ్రీ రామ్ మనోహర్ లోహియా, శ్రీ మధు దండవతే, శ్రీ ఎ. డి. మణి, శ్రీ ఎ. ఎం. తారకేశ్వరి, శ్రీ ఎ. పి. జైన్ తదితరుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

కచ్ ఒప్పందం నిరాకరించాలి

జనసంఘ్ అధ్యక్షుడి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ప్రధానమంత్రి పాకిస్తాన్‌తో అగౌరవప్రదమైన కచ్ ఒప్పందాన్ని నిరాకరించాలని ప్రధాన మంత్రికి భారతీయ జనసంఘ్ అధ్యక్షులు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్ నేడు విజ్ఞప్తి చేశారు.

జనసంఘ్ ప్రతినిధి సభకు ఆయన అధ్యక్షత వహిస్తూ, కచ్ ఒప్పందంపై సంతకం చేయడం విదేశీ శక్తుల వత్తిడిపై చేసిన పెద్ద పొరపాటన్నారు. ఈ పొరపాటును ఎంత త్వరగా ఉపసంహరించుకుంటే అంత మంచిదన్నారు.

ప్రభుత్వం ఆ విధంగా చేయనిపక్షంలో పార్లమెంటు సభ్యులు ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించి, జాతి అభిమానాన్ని గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్థికరంగంలోను, జాతీయభద్రతా దృష్ట్యాను కూడా దేశంలో పరిస్థితులు నానాటికి విపన్నస్థితికి దిగజారుతున్నవని ఆయన చెప్పారు.

సోవియట్ చోదితాస్త్రాల శక్తి

మాస్కో, ఆగస్టు 16 : సోవియట్ బాంబర్ విమానాలు శత్రువుల లక్ష్య మండలంలోకి చొరబడుతుండాలే అనుమన్న అస్త్రాలను అణురాకెట్‌లతో—చాలా దూరంగా ఉన్న వాటిని కూడా—కొట్టి ధ్వంసం చేయగలవని రష్యా వీరమార్షల్ స్టెఫాన్ క్రాసావ్‌స్కీ ప్రకటించారు.

టాస్ పత్రికకు ఒక యింటర్వ్యూ యిస్తూ వీరమార్షల్ క్రాసావ్‌స్కీ డ్యూటీ కమాండర్ సెర్జీ రూడెంకోలు సోవియట్ యూనియన్ యొక్క విమాన బలం, శక్తి వివరించారు.

గాలిలో ఏ "ఎత్తు"లో ఉన్నా సరే, సోవియట్ యూనియన్ చోదితాస్త్రాలు శత్రు విమానాలను ధ్వంసం చేయ గలవని వారు చెప్పడి చేశారు.

రష్యను విమానాలు, అవసరమైన చోటికి కేవలం పటాలాలనే గాక, యుద్ధ పరికరాలను టాంకులను, రాకెట్ స్థావరాలను కూడా తీసుకు పోగలవని వారు చెప్పారు.

రష్యా ఫ్రాన్స్‌లతో

సమితి బకాయిల తగాదా విరమణకు అమెరికా నిర్ణయం

సర్వ ప్రతినిధి సభ ప్రత్యేక సంఘ సమావేశంలో గోల్డ్‌బర్గ్ ప్రకటన

సమితి నిర్వహిస్తున్న శాంతి రక్షణ కార్యకలాపాలకయ్యే ఖర్చులను భరించడానికి నిరాకరించినందుకుగాను సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, తదితర దేశాలకు సమితి నిబంధనావళిలోని 19 వ అధికరణాన్ని వర్తింప జేసేందుకు, సమితి సర్వప్రతినిధి సభలో ఆ దేశాలకు ఓటు చేసే అధికారం లేకుండా చేసేందుకు రెండు సంవత్సరాలుగా తాను జరుపుతున్న పోరాటాన్ని అమెరికా నేడు విరమించుకున్నది.

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 16 :

అమెరికా రాయబారి శ్రీ ఆర్థర్ జె. గోల్డ్‌బర్గ్ సర్వ ప్రతినిధిసభ తాలూకు 33 మంది సభ్యులతోకూడిన ప్రత్యేక సంఘ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. అయితే ఉత్తరోత్తరా సమితి మామూలు బడ్జెట్‌లోని కొన్ని పద్దులకు కూడా అమెరికా తన వాటా చెల్లించడానికి నిరాకరించ వచ్చునని ఆయన పరోక్షంగా బెదరించారు.

పెక్కు ప్రతినిధి వర్గాలు అమెరికా ఇప్పుడు తీసుకున్న చర్య పట్ల హర్షం వ్యక్తం చేశాయి. దీనివల్ల 114 రాజ్యాల సర్వ ప్రతినిధి సభ మామూలుగా పని చెయ్యడానికి ఇప్పుడున్న అవరోధాలు తొలగి పోతాయని భావిస్తున్నారు.

శ్రీ గోల్డ్‌బర్గ్ సమితి సంస్థలో ప్రప్రథమంగా ప్రసంగిస్తూ సమితినిబంధనావళిలోని 19 అధికరణం విషయంలో తాను చెప్పిన వ్యాఖ్యానానికి అమెరికా కట్టుబడి ఉన్నదని, అయితే "ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా" సర్వ ప్రతినిధి సభ దానిని అమలు చేయడానికి సంసిద్ధంగా లేదన్న విషయాన్ని అమెరికా గుర్తిస్తున్నదని తెలిపారు.

శ్రీ గోల్డ్‌బర్గ్ ఉపన్యాసానంతరం సోవియట్ ప్రతినిధి శ్రీ పెట్రో మోరోజోవ్ తమ దేశం పైన్నెరిని పునరుద్ధరించారు. అయితే 19వ అధికరణాన్ని వర్తింప జేస్తామన్న బెదిరింపు నిర్ణయంతో లొంగింప బడితే ప్రపంచ సంస్థ ఆర్థిక పరిస్థితి బాగు పరచేందుకు పెద్ద పెట్టున స్వచ్ఛందంగా విరాళం ఇవ్వడానికి తమ దేశం సంసిద్ధతను ఆయన వ్యక్తం చేశారు.

శాంతియుత సహజీవనానికి ఒక సాధనంగా పని చేయుటకుగేంద్రుకు సమితిని రక్షించుటం అమరమని సోవియట్ యూనియన్ భావిస్తున్నట్లు శ్రీ మొరోజోవ్ వివరించారు.

స్వచ్ఛంద విరాళాల కోసం బ్రిటన్, కొన్ని స్కాండినేవియన్ దేశాలు విజ్ఞప్తి చేసిన అంతరం, అమెరికా, బ్రిటిష్ ప్రతినిధులు చేసిన ప్రసంగాలలో ప్రోత్సాహకర మైన అంశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

శ్రీ గోల్డ్‌బర్గ్ తమ ఉపన్యాసంలో, సమితి సర్వ ప్రతినిధి సభ మామూలుగా పని చెయ్యాలంటూ సమితి సభ్యులతో వ్యక్తమైన సమిష్టి అభిప్రాయాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు: "కర్నోల్ పూర్తిగా ఉన్న ఈ రోజులలో సర్వ ప్రతినిధి సభ కార్యకలాపాలు స్తంభింప చేయడం ప్రమాదానికి శ్రేయోదాయకం కాబట్టి ఈ సమిష్టి అభిప్రాయాన్ని మన్నించి చేయడానికి మేము ప్రయత్నించాం."

సర్వ ప్రతినిధి సభ త్వరలోనే మామూలు ప్రకారం తమ కార్యకలాపాలు కొనసాగించ గలుగుతుందని సోవియట్ ప్రతినిధి ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా ఈ విషయాన్ని సర్వ ప్రతినిధి సభ కార్య కలాపాలు మామూలుగా జరిగిపోవాలన్న సభ్యుల సమిష్టి అభిప్రాయాన్ని గుర్తించింది అని శ్రీ గోల్డ్‌బర్గ్ అన్నారు. "ఆ సమిష్టి అభిప్రాయాన్ని మేము మన్నించ్యం. అయితే సంస్థ తాలూకు కొన్ని కార్యకలాపాల విషయంలో ఖర్చులు సమిష్టిగా భరించాలన్న సూత్రం నుంచి మినహాయింపు కోసం ఏ సభ్యుడైనా పట్టుబట్టితే, బలవత్తరమైన కారణాలు అగుపించినప్పుడు అలాంటి మినహాయింపు జరగాలని కోరే హక్కు అమెరికా అట్టే బెట్టుకుంటుంది" అని ఆయన వివరించారు.

ఈ అంశాన్ని వివరించడానికి అమెరికా ప్రతినిధి నిరాకరించారు. ఉత్తరోత్తరా సమితి మామూలు బడ్జెట్‌లో ఏయో కొన్ని పద్దులను అమెరికా ఎన్నుకుంటుందని దీని అర్థమేమో ఆయన చెప్పలేదు.

అయితే వాషింగ్టన్‌నుంచి అందిన సమాచారాన్నిబట్టి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ విలేకరులతో మాట్లాడుతూ, అమెరికా ఖర్చులు అట్టే బెట్టుకుంటున్న హక్కు ఉత్తరోత్తరా సమితి మామూలు బడ్జెట్‌కు కూడా వర్తిస్తుందని చెప్పినట్లు తెలుస్తుంది.

సమితికి బకాయి పడిన రాజ్యాల వోటింగు హక్కులపై ఏర్పడిన వివాదం విషయంలో అమెరికా ఇలా తొంగిపోవడం వల్ల వియత్నాం సమస్యపైన, ఇంకా అనేక ఇతర ప్రపంచ సమస్యలపైన సర్వ ప్రతినిధి సభలో చురుకుగా పాల్గొనే అవకాశం ఏర్పడివుంది.

సెప్టెంబరు 21 వ తేదీన ప్రారంభం అవుతున్న సర్వ ప్రతినిధి సభ 20 వ సమావేశం నిర్విఘ్నంగా పని చేస్తుందని, ఆ సమావేశం ఉద్రిక్త పూరితమైనదిగా ఉండదని రాజకీయపరిశీలకులనేడు జోస్యంచెప్పారు.

భారత ప్రతినిధితో ఉథాంట్ మంతనాలు

న్యూయార్క్, ఆగస్టు 17: భారత అల్కాలిక ప్రతినిధి శ్రీ వి. సి. మిశ్రా నేడు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకొని కాశ్మీర్‌పరిస్థితిని గురించి చర్చ జరిపారు. ఉథాంట్ అభ్యర్థనమీద ఈ సమావేశం జరిగినదో, లేదా శ్రీ మిశ్రా తమంతట తాను ప్రధాన కార్యదర్శిని కలుసుకున్నారో తెలియ లేదు.

ఉథాంట్ పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ అహ్మద్ అలీతో కూడా నేడు రెండు సమావేశం కాగల దని ఇక్కడ ప్రకటించబడింది.

శాసన సభ్యులకు పొదుపు పథకం

ముఖ్యమంత్రిచే ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 17: శాసనసభ సభ్యులకు క్యుములేటివ్ థ్రిఫ్ట్ డిపాజిట్ పథకాన్ని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసన సభలోని తమ ఛాంబర్‌లో ప్రారంభోత్సవం జరిపారు.

ఈ పథకంలో చేరిన శాసన సభ్యులకు ముఖ్యమంత్రి పిన్ పుస్తకాలను పంపిణీ చేశారు. దీనిలో చేరినవారిలో మంత్రులు శ్రీ లక్ష్మీ కిరణయ్య, శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీమతి పద్మనాభయ్య, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కేడిసిసి శ్రీ సుబ్బరాజు ఉన్నారు.

ఈ పథకంలో ఇంతవరకు దాదాపు 145 మంది శాసన సభ్యులు చేరారు. ఈ పథకం పథకాలు రాజ శాఖామంత్రి శ్రీ లక్ష్మీ కిరణయ్య అధ్యక్షతన ఏర్పరిచారు.

ఆంధ్రా యూనివర్సిటీ

కావలయును

మార్పు చేయబడిన ప్రకటన

కెమిస్ట్రీ డిపార్టుమెంటులో ఎలక్ట్రానిక్ టెక్నీషియన్ పురోగమనారు దరిభాగపుల కొరకు బడుచున్నవి. జీతము గ్రేడు రు. 180—10—300 మరియు అలవెన్సులు.

అర్హతలు:—ఫిజిక్సులో డిగ్రీతో పాటు ఎలక్ట్రానిక్స్‌లో డిప్లమా లేక సమాన అర్హతలు ఎలక్ట్రానిక్ పరికరముల సర్వీసింగ్, అసెంబ్లింగ్ పనులలో అనుభవము.

ఎన్నిక కాబడిన అభ్యర్థిని అవసరమైనచో రేడియో ఆర్టికిల్స్‌కు సంబంధించిన పరికరములు సర్వీసింగ్‌లో మూడు నెలల ప్రత్యేక శిక్షణ నిమిత్తము ఎలక్ట్రానిక్స్ డివిజన్, ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్‌మెంట్, ట్రాంబే, బొంబాయికి పంపబడుదురు. అభ్యర్థి శిక్షణా నంతరము మూడు సంవత్సరములు పాటు పని చేయు గలవని యూనివర్సిటీవారితో ఒక అంగీకారము కుదుర్చుకొన వలయును.

అభ్యర్థుల స్వదస్తూరితో రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్సిటీ వార్తేతరు వారికి 31—8—1965 లేదీ గాని అందేలు కుండుగ గాని చేరవలయును.

(సం) పి వి వి. శేషగిరి,
రిజిస్ట్రార్.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు

NO. SER/MYD/35/65/Dt. 9-8-65

డెప్పర్ యార్డ్‌నకు ఉత్తరము వైపున (సోలింగ్ & మెటలింగ్)ను మరియు కరకరోడ్డు మలుపువద్ద (మెటలింగ్ మాత్రము) ను వాటర్‌టాండ్ మాకాడమ్‌రోడ్డు నిర్మించుటకు సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో 31-8-65 లేదీన మ. 3 గంటలవరకు దాఖలుచేయ కోరబడుచున్నవి.

ఎత్తిన్నట్టుని డిపాజిట్టు మొత్తము రు. 2956/—

ఈ క్రింది సంతకముదారు ఆఫీసునుండి 30-8-1965 తేదీ పా. 5-30 గంటల వరకు పని దినములో ఒక్కొక్క సెట్టుకు రు. 5/—(అయిదు రూపాయలు మాత్రము) చీఫ్ కాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డెన్‌రీచ్, కలకత్తా — 43 వారికి గాని లేక ఈ రైల్వేమీది యే స్టేషన్ మాస్టరునకు గాని స్వయముగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి పొందిన రసీదును దాఖలపరుస్తూ టెండరు ఫారములు మరియుపూర్తి వివరములు గల డాకుమెంటు నప్పుడుకి దరఖాస్తు

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ బ॥ షష్ఠి 1965 సం. ఆగస్టు 18 బుధవారం బుధ॥ షష్ఠి: సా. 5—54; అశ్విని: సా. 5—10 వర్జ్యం: వ. 1—23 మొదలు 3—01వరకు; తె. 3—10 మొదలు 4—47వరకు.

1965 సం. ఆగస్టు 19 గురువారం గురు॥ సప్తమి: సా. 5—21; భరణి: సా. 5—30; వర్జ్యం తె. 5—33 మొదలు.

ఆంధ్రపత్రిక

ఒడుకలేయని యొనరించిన
పరవాన యుత్రిదుము తన మనంబునకుగు దా
కొరులకు నని పేయకునికి
కరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ బ॥ షష్ఠి బుధవారం

కార్గిల్ ఉదంతం

—:o:—

కార్గిల్ దగ్గర పాకిస్తానీ స్థావరాలను భారత సైన్యం ఆక్రమించుకోవడం ఇది రెండవసారి. మొదటిసారి ఆక్రమించుకొన్నప్పుడు సమితి కార్యదర్శి అభ్యర్థనను పురస్కరించుకొని ఆయా వలన కొన్ని హామీలను పొంది భారతప్రభుత్వం జూన్ 30 వ తేదీనాడు తన సైన్యాలను ఆ స్థావరాలనుంచి ఉపసంహరించింది. అయితే ఇప్పుడు తిరిగి ఆ ప్రాంతంలో యుద్ధవిరమణ సరిహద్దులను పెద్ద ఎత్తున పాకిస్తాన్ అతిక్రమించడంతో ఆ హామీలు పనిచెయ్యలేదని, ఆ దేశానికి సమితిమాట వినే అంత ఓపిక, మర్యాద లేదనీ తేలిపోయింది. అందుచేత భారత్‌కు తిరిగి ఆ స్థావరాలను పట్టుకోవలసి వచ్చింది.

కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దులలో ఒక కార్గిల్ దగ్గరే కాక ఇంకా ఇతర రంగాలలో కూడ పాకిస్తాన్ అతిక్రమణలకు దిగుతున్నది. పాక్ సైన్యాలు ప్రదర్శిస్తున్న పద్ధతులు చూస్తుంటే యుద్ధ సహోదర సైన్యస్థాయిలో పడినట్లు విదితం అవుతున్నది. ఈ అతిక్రమణలలో తక్కినచోట్ల సంగతి ఎట్లా ఉన్నా, కార్గిల్ దగ్గర పాకిస్తాన్ జరుపుతున్న చర్యలు మాత్రం ఎత్తుగడతో కూడినవని, తన పొంతి బుద్ధితోపాటు "ఇతరుల" ప్రోద్బలంతోకూడా పాకిస్తాన్ ఈ పని చేస్తున్నదని భావించక తప్పడం లేదు.

కార్గిల్ ప్రాంతము కాశ్మీర్ సరిహద్దులలో ముఖ్యమైనది. ఈ ప్రాంతముమీదుగా శ్రీనగర్ నుంచి సరఫరా మార్గాలు లడక్‌లోని లే దాకా పోతున్నాయి ఆ మార్గాన్ని ఛేదించాలని, అవి ఉపయోగపడకుండా చేయాలని పాకిస్తాన్ యత్నిస్తున్నది. ఇటీవల ఆ మార్గాన్ని ఛేదించిన్లే పాకిస్తాన్ ప్రచారం సాగించింది. ఆ రోడ్డు దెబ్బ తిన్నా లేక మరి ఏమైనా లడక్‌లో విపరీత పరిస్థితి ఏర్పడిపోతుంది. అందువల్ల పాకిస్తాన్‌కు కలిగే లాభం సంగతి ఇక్కడి ఏమైనా ఇతరులకు మాత్రం మంచి లాభం కలుగుతుంది.

ఇట్లా మరో ఇతర దేశంకోసం పాకిస్తాన్ తన సైన్యాన్ని వినియోగిస్తున్నదాలని కార్గిల్ పై రెండు సార్లు దురాక్రమణ జరపడంతో అనుమానం కలిగి వస్తుంది. ఈ అనుమానం నిజమయితే ఇది చాలా విపరీతమైన పరిస్థితి. ఈ పరిస్థితి ఎదుర్కొనడం భారతదేశం విధి ఎరిస్థితిని ఎదుర్కొనడానికి భారత ప్రభుత్వం సర్వసిద్ధంగా వున్నట్లు రక్షణమంత్రి శ్రీ చవాన్, పార్లమెంటులో ప్రకటించారు ఇట్లా "సిద్ధంగా" వున్నామని అధికారంలో వున్నవారు చెప్పడం ఇది మొదటిసారి కాదు ఎప్పుడూ ఇట్లాగే చెపుతున్నారు ఇప్పుడు ఈ దుల్లయములు, అతిక్రమణలు కొనసాగుతూనే వున్నాయి. ఇప్పుడు తీవ్రమయినాయి. ఆ కారణంచేత పాకిస్తాన్ దురాక్రమణ చర్యలను అరికట్టడానికి గట్టి చర్యలు అవసరం అవుతున్నాయి. అంతేగాక పాకిస్తాన్ అనుసరిస్తున్న కొత్తరకం ఎత్తులను ఎదుర్కొనే విధానాలను గూడా ఆలోచించవలసి వుంది. పాకిస్తాన్‌తో భారతదేశ సంబంధాలు చాలా విచిత్రమైనవి. ఇప్పుడు కాశ్మీర్ యుద్ధ విరమణ సరిహద్దులలో పాకిస్తాన్ దుష్కృత్యాలు జరుపుతున్నా, కచ్ ఒప్పందం విషయమై ఆగస్టు 20 న జరగవలసివున్న విదేశాంగ మంత్రుల సమావేశాన్ని కాదనడం లేదు. అందువల్ల ఆ చర్యలకు ఈ సుముఖతకు అర్థం ఏమిటో కూడా ఆలోచించుకోవలసివుంది. విదేశాంగ మంత్రుల సభలో కాశ్మీర్ విషయం కూడా ప్రస్తావనకు రావాలని పాకిస్థాన్ అశిస్తున్నదా? లేక కచ్ ఒప్పందం తాలూకుమంతనాలుజరగవుతుని ఈ పరిస్థితిలో భారత్ ప్రభుత్వం చేత అనిపించి, కచ్ ఒప్పందం వృథా అయిపోతుందని ప్రచారం సాగించాలనీ పాకిస్తాన్ యత్నిస్తున్నదా? కచ్ ఒప్పందాన్ని ప్రతిఘటిస్తున్నవారు, పాకిస్తానీతో మాంతనాలు పడ్డనేవారు ఈ విషయాన్ని ఆలోచిస్తున్నట్లు తోచడం లేదు.

ఈ రెండు దేశాలు ఎల్లకాలం ఇటువంటి వుద్రిక్త పరిస్థితితో నతమతం అవుతూ వుండటం అసాధ్యమే కాక అసహజం కూడాను. కాబట్టి ఇప్పుడు పాకిస్తాన్ సృష్టిస్తూన్న విపరీత పరిస్థితిని సర్వతో ముఖంగా ఎదుర్కొనడం ఒక్కటే గాక ఈ విషమ స్థితినుంచి వుభయ దేశాలు బయటపడటం ఎట్లాగో కూడా ఆలోచన కలగవలసి వుంది. అందుకు ఆగస్టు 20 న జరిగే వుభయ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఒక మార్గాన్ని చూపేదైతే వుభయ దేశాల మధ్య సంబంధాలు బాగుపడి అవకాశం లాభించి ఈ రెండురాజ్యాల నాయకుల రాజనీతి దరితార్థం అవుతుంది.

—:o:—

లాస్ ఏంజిలిస్‌లో ప్రశాంతత

గవర్నర్ ప్రకటన: మొత్తం 32 మంది మృతి

లాస్ ఏంజిలిస్, ఆగస్టు 16: ఇక్కడ ఆరు రోజులుగా చెలరేగిన భీకర జాతి కలహాల నేటితో పూర్తిగా అంతమై అదుపులోకి వచ్చినట్లు కాలిఫోర్నియా గవర్నర్ యెడ్మండ్ బ్రౌన్ ప్రకటించారు. ఈ నీగ్రో శ్వేత జాతీయుల కలహాలలో తుపాకీగుళ్లకు గురియై యితరత్రా, మొత్తం 32 మంది మరణించారు.

ప్రావ్దా వ్యాఖ్య

క్రీమాస్కా నుంచి ప్రావ్దా పత్రిక యీ వార్తలను ప్రకటిస్తూ యీ సంఘటనలు, అమెరికా ప్రతిష్ఠకే పెద్ద దెబ్బ తీశాయని వ్యాఖ్యానించింది.

"జాపన్ గర్వంగా ప్రకటించే మహా మానవ సమాజం ఎంత అభూత కల్పనో యీ సంఘటనలు బుజువు చేశాయి."

తమ న్యూయార్క్ విశేషిని పంపిన వార్తలు పేర్కొన్న "యీ జాతి కలహాలు అమెరికన్ అధికార వర్గాలను అమితంగా భయభ్రాంతులను చేశాయి" అని ప్రావ్దా పేర్కొన్నది.

కాశ్మీర్‌లో పాక్ దుస్తంత్రం భగ్నం

జిమ్మూ కాశ్మీరులో ప్రవేశించిన సాయుధ పాకిస్తానీయు లుడివెళ్ళినట్లు జయప్రదంగా జరుగుతోంది. దుండగులు విపరీత పద్ధతులకు లోనైనారు. వీరిలో మారుమేరంతో వచ్చిన పాకిస్తాన్ సైనికులుగాని ప్రత్యేక శిక్షణ పొందిన పోరుబిడుగాని వాలాయంది ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికి పలాయనం చిత్తగిస్తున్నారు. తక్కిన వారిని వూదరపెట్టటం జరుగుతోంది.

నిజంగా ఈ పాకిస్తాన్ విధ్వంసకులూ, గెరిల్లా పోరులూ, తమకు లభించిన స్వాగత సత్కారాలకు అదిరిపోయి "బాబూ ఈ నిద్ర పోకాండను విరమించి మమ్మల్ని వెనక్కి రప్పించండి" అని ముజఫరాబాద్‌లోను, రావల్పిండిలోను ఉన్న తమ యజమానులకు ఆర్త సందేశాలు పంపుతున్నారు. ఇటువంటి ఆర్తనాదా లెన్నిటినో మన భద్రతాబలగాలు విని నగినాయి.

ఈ దుండగులను దౌడు తీయించటంలో మన భద్రతా బలగాలు ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలు ప్రశంసార్హాలు. పాకిస్తానీల దురుద్యమాన్ని మమ్మేచేయటంలో ఇంతకంటే కూడా ముఖ్యమైన పాత్ర వహించిన అంశం మరొకటి ఉంది. అది జమ్ము కాశ్మీర్ ప్రజలు ప్రదర్శించిన దేశభక్తి.

పాక్ తప్పుడు అంచనా

గత సోమవారం షేక్ అబ్దుల్లా అరెస్టుకు నిరసనగా హర్తాలు అయిన సభలు, హర్తాల్, పెద్ద ఎత్తున దౌర్జన్యానికీ గందరగోళానికీ అధికార ధిక్కారానికీ దారితీస్తాయనీ పాకిస్తానీ దుండగులు దానిని అదనుగా తీసుకుని విధ్వంసకాండకు దిగ వచ్చుననీ, కాశ్మీరులో తిరుగుబాటు వచ్చినట్లు తాము ప్రచారానికి చాటవచ్చునని రావల్పిండిలో ప్రస్తుతం సన్నివేశం పూహించారు. కాని అటువంటి దేమీ జరగలేదు. కాశ్మీరులో అల్టిరియారకం తిరుగుబాటులను ప్రోత్సహించాలని పాకిస్తాన్ పేసిన బ్రహ్మాండ పథకం భగ్నమై పోయింది.

కాగా అవతికాలంలోనే ఈ అక్రమ ప్రవేశకులను సాంతం తుడిచి పెట్టి వేయడం జరుగుతుందని ధైర్యంగా చెప్పవచ్చు.

ప్రధాన విషయాలు

కాని ఈ సందర్భంలో గట్టి ఆలోచన, అవసరమైన అంశాలూ భవిష్యత్తును గురించి సమాధానాలు వెతుకుకోవలసిన ప్రశ్నలూ చాలా ఉన్నాయి.

వాటిలోకి పోయేముందు కొన్ని ప్రధాన విషయాలను స్పష్టం చేయవలసి ఉంది.

(1) షేక్ అబ్దుల్లా అరెస్టును గురించి గాని, స్వయం నిర్ణయాధికారం గురించిగాని కాశ్మీరు ప్రజలు పట్టించుకోవటం లేదన్నట్లు సమం నటించటం అసంగతం. (2) అంతకంటే తెలివి తక్కువ విమిటంటే కొంత మంది జనాన్ని కదన సాధన సామగ్రిని నింపి కాశ్మీరులో తిరుగుబాటు తీసుకురావచ్చునని పాకిస్తాన్ తలచటం. (3) ఇప్పుడుగాని ఇంకొంత కాలంగానీ ఏమిజరిగినా కడకు రెండుదేశాలు శాంతి స్థేహితులతో ఉండక తప్పదు. రెండింటి మధ్య వివాదాలనూ, విభేదాలనూ పరిష్కరించుకొనే వికైక మార్గం శాంతియుత సంప్రతింపులే.

ముఖ్యమైన ప్రశ్న

కాబట్టి పాకిస్తాన్‌కు ఇది తెలిసి వచ్చేటట్లు చేయటమెట్లా అన్నదే ముఖ్యమైన ప్రశ్న. భారతదేశంమీదబలప్రయోగంద్వారాగాని మరే ఒత్తిడివల్లగాని, ఏమి సాధించలేమనేది పాకిస్తాన్ గ్రహించేటట్లు చేయాలి. కాశ్మీరులో తన ప్రస్తుత ప్రయత్నం విఫలమైనంతమాత్రాన పాకిస్తాన్ మళ్లీ ఇటువంటి దానికి దిగదనే హామీ ఏమీలేదు. కనుక ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. పైగా కాశ్మీర్ భౌగోళిక ఉనికి మనుకులు కూడా అక్కడక్కడ చిన్న చిన్న బృందాలు అక్రమంగా ప్రవేశించితే కనుగొనటం కష్టమనిపించేటట్లే ఉన్నాయి. నాగభూమిలోనే మన భద్రతా బలగాలు ఎంత అప్రమత్తంగా ఉన్నా విద్రోహులు తూర్పు పాకిస్తాన్ రాకపోకలు సాగించటాన్ని అరికట్టడం సాధ్యం కావటం లేదు. కాశ్మీర్‌లో అటువంటి పరిస్థితి ఎంత ప్రమాదకారిగా ఉంటుందో వేరే చెప్పనక్కరలేదు.

ఇటువంటి విషయా లన్నిటినీ బహిరంగంగా చర్చించరాదనే మాట నిజమే. కాని యుద్ధము, శాంతి మాదిరిగానే విద్రోహం కూడా రెండు పక్షాలవారూ చేయగలిగినట్టిదేనని పాకిస్తాన్ గ్రహించేటట్లు చేయవలసిన సమయం వచ్చిందని పలువురి అభిప్రాయం. పాకిస్తాన్ జాతీయ జీవనంలో అత్యంత బలహీనమైన రంగాలు చాలా ఉన్నాయి. అనంగతిని పాకిస్తాన్‌కు జ్ఞాపకం చేయటంవల్ల హాని ఏమీ ఉండదు.

ప్రభుత్వ బాధ్యత

వెయ్యి పై చిలుకు సాయుధ పాకిస్తానీలు కాశ్మీరులో ప్రవేశించటం, వారిలో పలువురు పాక్ సైన్యానికి చెంది ఉండటం జరిగినప్పుడు దానిని దండయాత్రగా కాక పొరబడటంగా ఎందుకు ఎంచుతున్నారని అప్పుడే ప్రశ్నలు వస్తున్నాయి.

పార్లమెంటులో ఇవి వడి వడి వస్తాయి. పాకిస్తాన్ దుశ్చేష్ట అంతర్యమేమిటో దానిని ఎట్లా ఎదుర్కొనవలసిందో విస్పష్టంగా చెప్పటానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉండటం చాలా ముఖ్యం. లేకపోతే కచ్చితపై పార్లమెంటు చర్చలలో సంభవించిందే మళ్లీ సంభవించవచ్చు. అప్పుడు కొద్దిమంది ప్రతికూల పక్షస్థుల ప్రశ్నల ఒత్తిడికి లొంగి ప్రధాని తరచు తొందరబాటుతో కూడిన జవాబులు ఇచ్చారు. అందువల్ల ఆ గొడవను సర్దుబాటు చేయటం క్లిష్టమయినది.

అటువంటి ప్రమాదానికి ఇంకా తావు వున్నదనేందుకు ఈ పాకిస్తానీ సాహస కృత్యం గురించి ఇంతవరకూ మంత్రులు, అధికార ప్రతినిధులు వెల్లడించిన వివిధభావాలేదిదర్శనం. ఢిల్లీలోని అధికార ప్రతినిధులు కాశ్మీరులో జరిగింది 'పొరబాటు విద్రోహం' అన్నారు. కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ అది పూర్తి దాడే అన్నారు. శ్రీమతి ఇందిరాగాంధి 1947నాటికీ ఇప్పటికీ పరిస్థితిలో తేడా లేదన్నారు. అప్పుడు ముందు దుండగులు తర్వాత పాక్ సేనా కాశ్మీర్‌లో ప్రవేశించటం జరిగింది.

దేశభక్తిగల బాధ్యత ఉన్నవారు కూడా శ్రీమతి ఇందిర భయానికి ఆధారం లేదనటం కేవలం వారు ఈ దుండగులను తీసివేసే మనసు లేకనే అని రేడియో చెప్పింది అన్న అభిప్రాయం కలిగించింది.

కచ్చి ఒప్పందం

ప్రస్తుతం ప్రస్తావనకు వస్తున్న వాటిలో కచ్చి ఒప్పందం ఒకటి. 20 వ తేదీ విదేశాంగ మంత్రుల సమావేశం జరగబోతున్నది కాబట్టి దీని ఎదుర్కొనే వారు చెలరేగే అవకాశం ఉంది. కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఇట్లా ప్రవర్తిస్తుంటే ఈ సమావేశం జరగటంలో లక్ష్యం లేదనేవారు ఉన్నారు.

అయితే మొత్తం మీద భారతదేశం గాని పాకిస్తాన్‌గాని చేసుకున్న ఒప్పందం నుంచి వెనక్కి పోవటం అప్రతిష్ఠం అవుతుంది.

పాకిస్తాన్ మూర్ఖంగా యుద్ధానికి దిగితే ఒప్పందాన్ని పాటించవలసిన అవసరం పోయింది. ప్రభుత్వం తనవిధానంగానే అలోచిస్తున్నదని, కమలకి దేశాంగ మంత్రుల సమావేశం నిర్వాట్లు సాగుతున్నవనీ తెలిసింది. శ్రీ భుట్టో ఢిల్లీలో మూడు రోజులు వుండేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ సమావేశం ఏమి చర్చించాలనే విషయమై ఉభయ దేశాల మధ్య అప్పుడే లక్ష ప్రాయభేదం కలిగింది. తన పిట్టు మెచ్చిన సమస్యలన్నింటినీ ప్రస్తావించే హక్కు తనకు కలదని భుట్టో వ్యక్తంచేశారు. భారత దేశం మర్యాదగా, ఇది కచ్చి ఒప్పందం ప్రకారం జరుగుతున్న సమావేశమని కనుక కచ్చి విషయమొక్కటే ఇందులో చర్చించదగినదనీ తెలియజేసింది.

("స్టేట్స్‌మన్" సౌజన్యంతో)

రాష్ట్రంలో నిర్మించే సినీమాలకు సబ్సిడీ సౌకర్యం పొడిగింపు

ముఖ్యమంత్రి వెల్లడి: హైదరాబాద్‌లో ఉత్తమ చిత్రాలకు బహుమతుల ప్రదానం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 17: త్రి సభ్యసంఘం వారు ఎన్నుకొన్న మూడు ఉత్తమ చలన చిత్రాలకు రాష్ట్రప్రభుత్వ పారితోషికాలు అందజేశారు. బహుమతులను ఆయా చిత్రాల నిర్మాతలు స్వీకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ చిత్రాలను ఎన్నుకొని వాటికి బహుమతులను ఇవ్వడం చలనచిత్ర చరిత్రలో ఇది మొదటిసారి. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధాని కూడా ప్రముఖ చలనచిత్ర కేంద్రంగా రూపొందాలని చేపట్టిన కొన్ని సహాయ కార్యక్రమాలలో ఉత్తమ చిత్రాలకు బహుమతుల నివ్వడం ఒక విశేషం.

మొన్న రాత్రి రవీంద్ర భారతిలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు వివిధప్రాంతాల నుంచి అనేక మంది చలన చిత్ర ప్రముఖులు విచ్చేశారు. సభకు రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లై అధ్యక్షత వహించారు.

ఉత్తమమైనవిగా ఎన్నుకోబడినవి మూడు. చిత్రాలు "డాక్టర్ చక్రవర్తి" (అన్నపూర్ణా పిక్చర్స్) 'కీలు బొమ్మలు' (హైదరాబాద్ మూవీస్)'గుడిగంటలు' (రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్).

శ్రీ అన్నపూర్ణా పిక్చర్స్ వారికి గవర్నర్ బంగారు పంది, నిర్మాత శ్రీ డి. మధుసూదన రావుకు రూ 10000 నగదు బహుమతి, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు రూ 4000 నగదు బహుమతి, హైదరాబాద్ మూవీస్ వారికి ముఖ్యమంత్రి వెండి పంది, నిర్మాత శ్రీ పి. గంగాధరరావుకు రూ 3000 నగదు, దర్శకుడు శ్రీ సి. ఎస్. రావుకు రూ 1000 నగదు బహుమతులు, మూడవ చిత్రం'గుడిగంటలు' నిర్మించిన శ్రీరాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్‌వారికి రజతపంది, దర్శకునికి 'మెమెంటో' లభించాయి. ఇవి గాక మూడుచిత్రాల్లోను ముఖ్య నటీనటులైన శ్రీమతిసావిత్రి, ఎ. నాగేశ్వరరావు, కె.జగ్గయ్య, జమున, ఎస్. టి. రామారావు, కృష్ణకుమారికి, డాక్టర్ చక్రవర్తి నటన రచయిత్రి శ్రీమతి కోడూరు కౌసల్యాదేవికి ప్రత్యేక పంది వచ్చినవి. బహుమతులను స్వీకరించడానికి శ్రీమతి సావిత్రి, శ్రీ ఎస్. టి. రామారావు గారలు కొన్ని అనివార్యకారణాలవల్ల సభకు హాజరు కాలేకపోయినారు. ఉత్తమ హాస్య నటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్య ప్రభుత్వ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.

బహుమతులను అందజేసిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అరించిన విధంగా హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమాలు త్వరిత గతిన కొనసాగుతున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇక్కడ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు ఇతర ప్రాంతాలలో పోటీ పడాలనే దృష్టితో చేయు జేయని ఆంధ్రులకుకూడా ఒక ప్రముఖ చలన చిత్ర కేంద్రం వున్నదని సగర్వంగా చెప్పుకొనగలగడానికి ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వివరం చేశారు.

నాటక రంగంలో ఆంధ్రులు సాధించిన అభివృద్ధి గడించిన కీర్తి చిత్రరంగంతో కూడా జరగాలని తాము ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో నిర్మించే చిత్రాలకు సబ్సిడీ యిచ్చే కాలపరిమితిని మరొక రెండు సంవత్సరముల వరకు పొడిగించడం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

చలనచిత్రాలప్రదర్శనకు నీతిని, సంస్కారాన్ని బోధించేవిగాను, సంస్కృతిని పెంచడానికి, సమాజ వికాసానికి తోడ్పడేవిగా వుండాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి నిర్మాతలను ఉద్బోధించారు. కేవలం ధనాపేక్షనే దృష్టిలో వుంచుకొనకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పూనుకొన్న కార్యక్రమాలవలన అనేకమంది క్రింది తరగతులవారికి ఉద్యోగావకాశాలు కల్పించడం కూడా ముఖ్యోద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

వచ్చే సంవత్సరం నుంచి ఈ బహుమతి ప్రదానోత్సవాలను ఉగాది పండుగనాడు జరుపుకోవాలని తాము అభిలషిస్తున్నామని, ప్రేక్షకుల సౌకర్యార్థం రవీంద్ర భారతిని ఎయిర్ కండిషన్ చేయించబోతున్నామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

గవర్నర్ శ్రీ తానుపిళ్లై తమ అధ్యక్షోపన్యాసంలో లేదుచలనచిత్రాలప్రభావంప్రజలపై బాగా పడుతున్నందున ఉత్తమమైన, నీతివంతమైన చిత్రాలు నిర్మించాలని కోరారు. చిత్రనిర్మాతలు, దర్శకులు బాధ్యతకూడా దేశసేవతో కూడుకుని వున్నదని ఆయన చెప్పారు. బహుమతులు పొందినవారి పందరిని అభినందించారు.

అంతకుముందు ఆర్థిక మంత్రి డాక్టర్ పుచ్చలపల్లి సుందరయ్య (వెనుకనున్నా) ప్రభుత్వఆర్థిక స్థితిగతులు పెంచుకోవాలనే విషయాన్ని కూడా దృష్టిలోవుంచుకొని ఈ సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సకలభాషా సమ్మేళనము, వుత్కృష్టమైన సమాజసంపదకూడు కొన్ని వాతావరణం వున్నదనీ, అందువల్లనే చిత్ర నిర్మాణం ఇక్కడ జరగడానికి ప్రభుత్వం పోత్సహిస్తున్నదని ఆర్థికమంత్రి చెప్పారు. హైదరాబాద్‌లో పరిశ్రమ అభివృద్ధికి తొలుత కొందరు అనుమానాలు, అభ్యంతరాలు తెలిపినప్పటికీ ప్రభుత్వ ప్రయత్నం సఫల్యం కాగలుగుతున్నందుకు సంతోషిస్తున్నామని ఆయన చెప్పారు. మద్రాసులో వున్న చిత్ర పరిశ్రమ పెద్దలందరూ హైదరాబాద్ రావడానికి ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక ప్రముఖ నటుని తాము టీవీల కలిసినప్పుడు హైదరాబాద్‌లో స్టూడియో సౌకర్యాలు కావలసినన్నిలేక పోవడం వల్లనే తాను రాలేకపోయానని అభిప్రాయాన్ని వెల్లడించారని అందువల్ల దర్శకులూ స్టూడియోల నిర్మాణానికి సత్వర చర్యలుతీసుకొంటున్నామని ఆయన చెప్పారు. ఈ పరిశ్రమయొక్క సాధక బాధకాలను పరిశీలించవచ్చే ప్రణాళికలో ఇందుకు తగిన సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో చిత్రాలను నిర్మించడానికి అన్నిభాషల చలనచిత్ర ప్రముఖులు ముందుకు రావలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

(ప్రారంభంలో అతిథులకు స్వాగతం చెబుతూ రాష్ట్ర) సమాచారశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి స్టూడియోల నిర్మాణానికి పరిశ్రమలో పనిచేసే వారికి గృహ సౌకర్యాల నిమిత్తం ప్రభుత్వం సేకరించిన రెండువందల ఎకరాల ప్రాంతంలో త్వరగా పనులు ప్రారంభించమని చెప్పారు. ప్రభుత్వం అరించిన విధంగా హైదరాబాద్ చిత్ర పరిశ్రమ కేంద్రంగా రూపొందడానికి ముడి ఫిలిం కొరత అటంకం కాకుండా పొందడానికి హైదరాబాద్‌లో కూడా ముడిఫిలింను సంపాదించే ఏర్పాట్లు చేయుచున్నామని ముడిఫిలింను అభిలషించే ఏర్పాట్లు చేయుంచాలని తాము ఇద్దేశిస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రం నుంచి ఎగుమతయ్యే సొగసు, మైకాలవల్ల వస్తున్న విదేశీ సూరక ద్రవ్యం మించి కొంత మొత్తాన్ని ఇందుకు వినియోగించవచ్చునని శ్రీ గురుమూర్తి అన్నారు.

అందరు కళాకారులు ఇక్కడికి వచ్చి ఏర్పాట్లు చేసుకొంటున్నందుకు హర్షిస్తూ హైదరాబాద్‌లో పెద్ద సినిమా థియేటర్సు నిర్మించాలని సంకల్పించిన ప్రముఖ నటుడు శ్రీ ఎన్. టి. రామారావును అభినందించారు. పరందరూ చూపే ఉత్సాహంవల్ల హైదరాబాద్ అయిదు సంవత్సరాలలో ప్రముఖ కేంద్రంగా మారిపోగల అవకాశాలు

(మిగతా 5 వ పేజీలో)

రష్యాకు 150 టన్నుల మామిడిరసం

కూకట్‌పల్లి కర్మాగారం నుంచి ఈ ఏడు ఎగుమతి

("ఆంధ్ర పత్రిక" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 16—కూకట్‌పల్లిలోని రాయ్ అండ్ సన్స్‌వారు రష్యాకు ఎగుమతి చేయబడ్డ మామిడి రసం మొదటి తరం నమూనా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న విడుదల చేశారు.

ముఖ్యమంత్రి కర్మాగారం అంతటా తిరిగి, రసం తీసే యంత్రం పనిచేసే తీరు పట్ల ఆసక్తి ప్రదర్శించారు. ఇక్కడ తయారు చేసే సరుకులు ఎగుమతి అవుతాయి కాబట్టి నాణ్యతను కాపాడవలసిందని కర్మాగార యజమానులకు ఆయన సలహా యిచ్చారు. ఆ మీదట ఆయన కర్మాగారంలో తయారైన మామిడి రసాన్ని చవిచూశారు.

అంతకు ముందు కర్మాగార యజమానుల తరఫున శ్రీ వి. అవతార్ సింగ్ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. "ఐదు మాసాల క్రితం ఉత్పత్తి ప్రారంభించిన అనంతరం మా సంస్థ రాష్ట్రంలోని వ్యవసాయోత్పత్తిని వినియోగించుకొనడానికి తాయత్తులా కృషి చేస్తోంది." అని ఆయన చెప్పారు. ఈ కర్మాగారం ఇదివరకే బెల్జియం, ఇంగ్లాండ్ దేశాలకు తన సరుకులను ఎగుమతి చేసింది. ఈ ఏడు రష్యా 150 టన్నుల మామిడి రసం కావాలని ఆర్డరు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయోత్పత్తిని వినియోగించుకొనటం ద్వారా తమ సంస్థ చెప్పుకోతగ్గ ప్రమాణంలో విదేశీ ద్రవ్యం ఆర్జించగలదని ఆశాభావాన్ని శ్రీ సింగ్ వ్యక్తం చేశారు. ఈ కర్మాగారం రు. 60 లక్షలు విలువగల విదేశీ ద్రవ్యం ఆర్జించగలదని ఆశిస్తున్నారు.

—:o:—

పాకిస్తాన్ కొత్త ఎత్తుగడలు

ఢిల్లీకి ముందుగానే తెలుసునని చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16: పాకిస్తాన్ ఇటీవల ప్రారంభించిన కొత్త తరహా పోరాటాన్ని కాశ్మీర్‌లో అరుపగలదని భారత ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రభుత్వానికి ముందుగానే సమాచారం అందినదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రామేశ్వర్ తాంతియాకు చెప్పారు.

ఈ సమాచారం ముందుగా లభ్యం కావడం వల్లనే పాకిస్తాన్ ప్రయత్నాలను నిరోధించగలిగామని ఆయన అన్నారు.

మరొక అనుబంధ ప్రశ్నకు ఆయన జవాబిస్తూ వివిధ గూఢచారి సంస్థలు సేకరించిన సమాచారం ప్రాతిపదికగా పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని గురించి అంచనా వేయడానికి సిద్ధపడినదని, అయితే ఏ సమయంలో, ఎక్కడ వారు భారత భూభాగంలోనికి ప్రవేశించగలరో ఖచ్చితంగా తెలియలేదని చెప్పారు. అతిక్రమణదారులు యుద్ధ విరమణ రేఖే పొడవునా అనేక మార్గాలద్వారా వచ్చారని ఆయన తెలిపారు.

** దినఫలం **

మూలక వ్యవహారాలు: ఆగస్టు 18 బుధవారం రాత్రి 9.56 గంటలవరకు తిథి మంచిదికాదు తరువాత మంచిది. రాత్రి 8.28 గంటలవరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 19 గురువారం—రాత్రి 9—42 గంటలవరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు.

ప్రదూణాలు: ఆగస్టు 18 బుధవారం రాత్రి 9—56 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. రాత్రి 8—29 గంటలవరకు నక్షత్రం మంచిది (వ్రుద్ధి యోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు. (కాలయోగం మంచిదికాదు), 19 గురు రాత్రి 9—42 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. (రాత్రి 8—57 గంటలవరకు వజ్ర యోగం మంచిది తరువాత లంబయోగం మంచిదికాదు) (వర్జ్యము, దుర్ముహూర్తము గమనించవలెను.)

18-8-1965 బుధవారం

(ఈ సం 1887 శ్రావణ మాసం 27)

మేషం

నిష్ఠటంటే ఈ దినం బాగా ఉంటుంది. కాని ప్రతి వ్యవహారంలోను మీకు యేదో ఒక సందేహం కలుగు తుండడంవలన సాహసించి యే పని చేయలేరు. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆశ్వినీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో అకస్మాత్తుగా వ్యతిరేక పరిస్థితులు యేర్పడతాయి. వ్యాపారంలో మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాలవల్ల ఇప్పుడు యిబ్బంది కలుగుతుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన

పత్రాల ఆధారంగా కచ్ సరిహద్దు నిర్ణయం

ఒప్పందంపై లోక్‌సభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

కచ్ ఒప్పందంలోని షరతులప్రకారం, సరిహద్దు సమస్యను ట్రిబ్యునల్‌కు నివేదించవలసివస్తే, సాక్ష్యపత్రాల ఆధారంగానే సరిహద్దునిర్ధారణ జరుగుతుందని సుస్పష్టమేనని ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న లోక్‌సభలో చెప్పారు.

కాశ్మీర్ పరిస్థితి విషయంలో తాము, జరిగిన నాలుగు నెలలలోగా మధ్య వర్తిత్వం తమ తోటి పింత్రులు, పక్షాల లీడర్ సంఘం ఏర్పడాలి" ఆందోళనలో పాలుపంచుకొంటున్నామన్నారు. "1959—60 లో జరిగిన భారత్ కాశ్మీర్‌లో పరిస్థితి పూర్తిగా అదుపులో పాకిస్తాన్‌ల సరిహద్దు ఒప్పందాలకు అనుగుణంగానే శాంతి ఉన్నదని ప్రధాన మంత్రి చెప్పారు. పోరు ఒప్పందం ఉన్నది. 1959 విరమణ రేఖకు ఆవలనుంచి వచ్చిన సాయుధ నవంబరు 16న, 1960 ఫిబ్రవరి 9న మూకలను వెనికి పట్టి వేయటం జరుగు సభలో, కీర్తి శేషులైన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, స్టేట్ మంత్రిణి శ్రీమతి తున్నదని లక్ష్మీమీనన్, ఆయా ఒప్పందాలను సభలో ప్రవేశ పెట్టి, ప్రకటనలు చేయటం జరిగింది.

"పాకిస్తాన్ తాను ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీ చేసి, యథా పూర్వ స్థితి పునరుద్ధరిస్తేనే సంభాషణలకు అంగీకరిస్తామని గత సమావేశంలో నేను ప్రకటించాను. కంజార్‌కోటను ఖాళీ చేయాలని కూడా అన్నాము. ఇదంతా జరిగింది. కంజార్‌కోటలో పాకిస్తాన్ చౌకీలు లేవు. వారు ఆక్రమించుకున్న బియర్‌బెట్ తదితర స్థావరాలను వారు ఖాళీ చేశారు."

"గస్ట్ విషయంలో కూడా జనవరి 1 నాటి పరిస్థితి పునరుద్ధరింప బడుతుంది. వివరాలను రూపొందించటానికి ఉభయ దేశాల అధికారులు సమావేశమైనారు."

యథాపూర్వ స్థితిని గురించి ప్రధాని ఇలా వివరించారు: "ఒప్పందం ప్రకారం జనవరి 1 నాటి స్థితి పునరుద్ధరింపబడింది. యథాస్థితి అంటే ఒక సమయంలో ఉన్న యథాపూర్వ స్థితికి అంగీకరించి, మనం కొత్త సూత్రమేదీ ప్రవేశ పెట్టలేదు."

—:o:—

కచ్ పోరులో బందీల మార్పిడి

పాక్ అందర్నీ పంపలేదని అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16—కచ్ పోరు సందర్భంగా బందీలుగా పట్టుకోబడిన సైనికుల మార్పిడి మొన్న వాఘాలోట్ట జరిగినట్లు ధృవపరుస్తూ, బందీలుగా పట్టుబడివుండవచ్చునంటూ భారత్ తెలియజేసిన వారి సందర్శనకు పాకిస్తాన్ తిరిగి పంపలేదని లక్ష్మణ మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఆర్. సి. సిక్కాతో సహా మొత్తం 35 గురిని, పాకిస్తాన్ తిరిగి పంపింది. శ్రీ సిక్కా బందీ అయినట్లుగా ప్రకటించటానికి భారత్ అంగీకరించలేదు. తూఫానీ విమానంలో క్షణ విన్యాసాలు జరుపుతూన్న ఫ్లయిట్ లెఫ్టినెంట్ సిక్కా విమానం అదీనంలోప్పి, పాకిస్తాన్ ప్రాంతంలోకి వెళ్లగా, అక్కడ పాకిస్తాన్ ఫైటరు విమానాలు బలవంతాన మన విమానాన్ని దించివేశాయి.

విమానం తిరిగి యిచ్చే విషయంపై ఇంకా చర్చలు సాగుతూనే వున్నవని అధికార ప్రతినిధి చెప్పారు. విమానాన్ని, విమాన చోదకుడ్ని కూడా త్రిప్పి పంపాలని భారత ప్రభుత్వం కోరింది.

కాశ్మీర్ పై సోవియెట్ వైఖరిలో మార్పు లేదు

—లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కాశ్మీర్ విషయంలో, తాము చాలాకాలంనుంచీ అనుసరిస్తున్న విధానాన్ని సోవియెట్ నాయకులు పునరుద్ఘాటించారనీ, వారికి శాంతిలోనూ, శాంతియుత సహజీవనంలోనూ పూర్తి విశ్వాసం ఉన్నదనీ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న లోక్‌సభలో చెప్పారు.

కచ్—సింధ్ సరిహద్దు సమస్య విషయంలో భారత్ స్థితిని వారు పూర్తిగా అవగాహన చేసుకున్నారనీ, ఆ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారనీ, ఆయన చెప్పారు. తమ రష్యా సందర్శనవల్ల ఉభయ దేశాల మధ్య స్నేహ సహకారాలు పటిష్ఠమైనవన్నారు.

భారత అభివృద్ధి పథకాలకు తన సహకారాన్ని కొనసాగించ నుమని రష్యా హామీ యిచ్చిందని ఆయన వెల్లడించారు. రక్షణ రంగంలో కూడా భారత్ అనుకున్న ప్రకారం సహాయ పడటానికి రష్యా అంగీకరించినదన్నారు.

తమ ఇటీవలి రష్యా యాత్రానుభవాలను గురించి ప్రస్తావిస్తూ ప్రధాని పై విషయాలు చెప్పారు.

తమ యుగోస్లావియా యాత్రను ప్రస్తావిస్తూ వియత్నాం పరిస్థితికి సంబంధించిన పక్షాల వారెవరూ సంప్రదింపులకు సిద్ధం గాలేనందున, తాము శ్రీ టిటో ఈ సమస్యా పరిష్కారానికి ఒక మార్గం కనుగొనలేక పోయామని, అయినా ఆయా పక్షాలను సమావేశ పరిచేందుకు శాంతి కాముక, నిబంధ రాజ్యాలన్నీ ప్రయత్నాలు చేయాలని భావించామనీ శ్రీ శాస్త్రి చెప్పారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు: "ఉత్తర వియత్నాంపై బాంబులు వేయటం మానాలని కూడా మేము అభిప్రాయపడ్డాము. ఇందు వల్ల సంఘర్షణలు ఆగిపోయి, సమావేశం జరగటానికి అనువైన పరిస్థితులు ఏర్పడతాయి. 1954 జెనీవా ఒప్పందం ప్రకారం శాంతియుత పరిష్కారం కనుగొనాలని మేము అభిప్రాయపడ్డాము."

కెనడా యాత్రను గురించి ప్రస్తావిస్తూ, కెనడా ప్రజలు కూడా భారత ప్రజలవలెనే వియత్నాంలో సంఘర్షణలు నిలిచి పోవాలనే కోరుతున్నారన్నారు.

భారత్ 4వ సంచార్య ప్రణాళికకు కెనడా చెప్పుకోదగ్గ సహాయం చేయగలదనే తాము విశ్వసిస్తున్నామని శ్రీ శాస్త్రి చెప్పారు.

స్వాతంత్ర్య రక్షణ ప్రజల కర్తవ్యం

శ్రీ తిమ్మారెడ్డి ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17—ప్రాణత్యాగాలుచేసి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి దేశస్థులు అందరూ సన్నద్ధులై వుండాలనీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

గాంధి భవన ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

'భారతదేశపు చరిత్రను, స్వాతంత్ర్య సంగ్రామాన్ని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన అనేక మంది పెద్దలను నేడు దేశమంతా జ్ఞాపకం చేసుకొనవలసిన అవసరమువున్నది. ముఖ్యంగా గాంధి, నెహ్రూ మరియు సర్దార్ పటేల్‌గారలు చేసిన త్యాగము చూపిన పట్టుదల మరియు దేశభక్తి యువకుల హృదయాలలో చెరగని ముద్రగా నిలిచి వారిని ఉత్తేజ పరచగలదన్న విశ్వాసం నాకుంది."

నేటి యువకులు ఆ మహా నాయకులు చూపిన మార్గములో నడిచి వారి ఆత్మలకు శాంతికలుగ చేయాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. ఆ నాయకులు సంపాదించిన స్వాతంత్ర్యాన్ని ఎన్ని త్యాగాలు చేసి అయినా కాపాడవలసిన గురుతరమైన బాధ్యత మన అందరిపైనా ఉన్నదని ఆయన అన్నారు. ఎటుచూచినా యుద్ధ మేఘాలు ఆవరించి వున్న నేటి క్లిష్ట పరిస్థితులలో భారతదేశం శాంతి స్థావరంగా ఒక అతి ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసి వుంది. కాబట్టి కాంగ్రెస్ వాదులు మరియు దేశ ప్రజలు అందరూ జాతీయ అభ్యుదయానికి అండగా వుండి తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

అంతకు ముందు కాంగ్రెస్ సేవాదళము వారు శ్రీ తిమ్మారెడ్డికి వందన సమర్పణముచేసినారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి రెవిన్యూ మంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి, శాసన పరిషత్తు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పతాక వందనానికి హాజరయ్యారు.

—:o:—

అతివాదులు మినహా మిగిలినవారి విడుదల

మద్రాసు రాష్ట్రప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వర్గీస్ వెల్లడి

మద్రాసు, ఆగస్టు 17—రాష్ట్రంలో భాషా వివాదం విషయమై జరిగిన ఆందోళనలో దేశద్రోహ నిబంధనల క్రింద అరెస్టయిన వారిలో ఒక్క అతివాద కమ్యూనిస్టులను మినహాయించి, మిగతా వారినందరినీ విడుదల చేయడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ టి. ఎ. వర్గీస్ నిన్న ప్రకటించారు. దాదాపు 250 మంది విడుదల అవుతారని ఆయన అన్నారు.

గత మాసంనుంచి నిర్బంధంలో వున్న పదిమంది విద్యార్థి నాయకులలో ముగ్గురిని విడుదల చేయాలని నిన్న ఉత్తర్వులు చేశారు. ఈ ముగ్గురి పేర్లు ఇవి: కె. సేతు (మధుర వైద్య కళాశాల) రామ మద్రబాయ్యా (ఎస్. డి. టి. హిందూ కళాశాల తిరువల్లేరి), ఆంథోనీ లూయిస్ (సర్వోజి కళాశాల, తంజావూరు). మిగిలిన ఏడు మందిని ఈ వారంలో విడుదల చేస్తారు. ఈ వారం తర్వాత దాదాపు 80 మంది అతివాద కమ్యూనిస్టులు మాత్రమే రాష్ట్రంలో నిర్బంధంలో వుంటారని శ్రీ వర్గీస్ పత్రికల వారికి తెలియచేశారు.

ఒప్పందానికి వచ్చాక క్షమాపణ కోరరాదు

రాయలసీమ గ్రామోద్యోగుల వ్యవహారంలో ప్రభుత్వ వైఖరిపై శాసనసభలో విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 17:

ఇటీవల తమ రాజీనామాలను ఉపసంహరించుకున్న రాయలసీమ గ్రామోద్యోగులు క్షమాపణ చెప్పకొనందే పనిలోకి రానివ్వమని అధికారులు అభ్యంతర పెడుతున్నారని, గ్రామోద్యోగులు ఆందోళన విరమించి ప్రభుత్వంతో ఒక ఒప్పందానికి వచ్చిన తరువాత ఇటువంటి నిబంధనలు విధించడం అనుచితమని పలువురు సభ్యులు నేడు రాష్ట్ర శాసనసభలో విమర్శించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, వారు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం క్షమాపణ చెప్పుకుని పనిలోకి చేరవలసి ఉన్నదని అన్నారు.

ఈ నిబంధన వారి ఆత్మ గౌరవానికి భంగకరం కదుకదా ప్రభుత్వం ఔదార్యంతో దీనిని తొలగించడం అవసరం కాదా? అని శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎం. రామగోపాలరెడ్డి, టి. కె. ఆర్. శర్మ ప్రభృతులు ప్రశ్నల వరంపరను కురిపించారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఈ విషయాన్ని పరిశీలించ గలమని హామీ ఇచ్చారు.

శ్రీ పంకా సత్యనారాయణ: క్షమాపణ చెప్పుకుంటామని వ్రాత పూర్వకంగా తెలియ జేశారా?

మంత్రి: ప్రతి దానికి వ్రాత పూర్వకంగా అవసరం లేదండి. క్షమాపణ వారు మొదట చేసుకున్న ఒప్పందం ప్రకారమే చెప్పుకో వలసి ఉంది.

క్షమాపణ చెప్పుకుంటేనే ఉద్యోగాలలోకి చేర్చుకుంటామని గ్రామోద్యోగులపై వత్తిడి తీసుకుని వచ్చారా? అని ఒక సభ్యుడు వేసిన ప్రశ్నను ఖండిస్తూ అటు వంటిది జరుగనే లేదని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

శ్రీ రామగోపాలరెడ్డి: గ్రామాలలో గ్రామోద్యోగులకు ఎంతో గౌరవం ఉంటుంది. అటువంటివారు క్షమాపణ చెప్పుకోడం బాగా ఉండదు. గనుక ఈ నిబంధనను తొలగిస్తారా?

మంత్రి: వారు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించారు. అసలు వీరిని మరి కొందరు ఇలా ప్రవర్తించడానికి (బయటవారు) తప్పుదారిని పట్టించారు. ఈ గ్రామోద్యోగులు కనీసం ప్రభుత్వం వద్దకు వచ్చి అయినా విషయాలను వివరించలేదు.

మరొక ప్రశ్నకు సమాధానంగా, ఒప్పందంలో ఉన్న వాలుగు నిబంధనలకు వారు అంగీకరించారనీ, అందులో క్షమాపణ చెప్పుకొనడం ఒకటనీ మంత్రి చెప్పారు.

ప్రశ్న: వీరు రాజీనామాలు ఇచ్చిన తరువాత తిరిగి పనిలో చేరిన మధ్యకాలంలో పనులు జరుగక ప్రభుత్వానికి ఏదైనా నష్టం వాటిల్లిందా?

మంత్రి: అవునండి, కొంత నష్టం జరిగిన మాట నిజం. జమాబందీ సమాళ్ల చాలా ఆగిపోయాయి. అయినప్పటికీ ప్రభుత్వం ఆ మధ్యే కాలానికి కూడా వారికి పూర్తి జీతా లివ్వాలని భావించింది.

శ్రీ టి. కె. ఆర్. శర్మ: క్షమాపణ చెప్పుకోవాలని పత్తిడి చెయ్యకుండా ఉండరాదా? తరువాత, పాత బకాయిలు పనులు చేస్తేనే జీతాలు ఇస్తామని కొందరు అంటున్నారుకదా?

మంత్రి: పాత సమాళ్లు, జమా బందీ సమాళ్లు మొదలైనవి చెయ్యాలని అన్నాం. కాని మారుశాతం సమాళ్లు జరగాలని అనలేదు. పని చురుకుగా చేసే కొంత అయినా అభివృద్ధిని చూపాలి అడిగాం.

శ్రీ సీతారామయ్య: ఎవరు వీరిని తప్పుత్రోవ పట్టించారు?

మంత్రి: మీకే తెలియాలి.

శ్రీ వావిలాల: క్షమాపణ ఏ సందర్భంలో ఇవ్వమని అడగడం జరిగింది?

మంత్రి: మూడు గ్రామోద్యోగుల సంఘాల వారు సంత్రివర్గంను కలిసి, వారు సూచించిన నిబంధనలకు ఒప్పుకున్నారు. రెవిన్యూ బోర్డు వారికి కూడా వివరాలన్నీ తెలుసు.

మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, 1968 వరకు వారు ఎట్టి ఆందోళనకు పూనుకోమని ఇదివరలో హామీ ఇచ్చి ఉన్నారనీ, దానిని అనుసరించి ప్రభుత్వం కూడా వారిని పనిలో నుంచి తీసివేయమని, ప్రస్తుత పద్ధతిలో మార్పులు చెయ్య బోమనీ, చెప్పడం జరిగిందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

—:o:—

"లోహియా విడుదల దినం"

భార్గియా, ఆగస్టు 17—"లోహియా విడుదల దినాన్ని" పాటిస్తూ సంయుక్త సోషలిస్టు కార్యకర్తలు నిన్న ఇక్కడ ఒక పూరేగింపు జరిపారు. డాక్టర్ రామ్ మనోహర్ లోహియాను విడుదల చేయాలని వారు నినాదాలు చేశారు.

ఇటీవల జరిగిన సంఘటనల సందర్భంలో అరెస్టుచేసిన డాక్టర్ లోహియాను, తదితర ఎస్. ఎస్. పి. నాయకులకు విడుదల చేయాలని, కోరుతూ ఒక బహిరంగ సభలో వీరు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. బీహార్‌లో ఎలుచోట్ల పోలీసులు కాల్పులు జరుపుతున్న విషయమూ వీరు మరొక తీర్మానం చేశారు.

బ్రహ్మపుత్ర వరదలు

పోర్టబ్ ఆగస్టు 17—బ్రహ్మ పుత్ర వరదలవల్ల జోర్హట్ సబ్ డివిజన్‌లోనిముఖ్యభాగంలో వున్న సింక్లుగూర్ చాళా పాతి ఘర్‌లు మునిగిపోయాయి. ఈ వరదలవల్ల 45 గ్రామాలలోని వేలాది ప్రజలకు దెబ్బ తగిలింది బ్రహ్మపుత్రకు ఈనీడాది వచ్చినవరదల వల్ల ఇంతవరకూ ఈ ప్రాంతాలకు వరద దెబ్బ తగలలేదు.

వరద బాధితుల సౌకర్యార్థం నిర్మించిన సహాయక శిబిరాలకు ప్రజలను తరలించారు.

మొన్న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రత్యేక నిధిని నిర్వాటుచేసి సహాయక శిబిరాల్లో వుంటూన్న వరద బాధితులకు కొబ్బరి కాయలను పంచిపెట్టారు.

విదేశ ప్రచారశాఖలో పాక్ అనుకూలురు

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుని ఆరోపణ: వివరాలు తెలియజేయమని స్వరణ్‌సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

విదేశాలలోవున్న భారత దేశ ప్రచార నిపుణులలో కొందరు 'పాకిస్తాన్ అనుకూలురని', కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి ఎస్. పట్టాభిరామన్ ప్రకటించటంతో, నేడు రాజ్యసభలో కొద్దిగా గందరగోళం చెలరేగింది.

దేశపు విదేశ ప్రచారాన్ని రూపొందించటానికి పత్రికా రచయితలతో ఒక సంఘాన్ని నియమించ వలసిందిగా శ్రీ పట్టాభిరామన్ కోరారు.

శ్రీ పట్టాభిరామన్ ఆరోపణ "చాలా తీవ్రమైనదని" విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ అన్నారు. 'పాకిస్తాన్‌అనుకూలురు,ప్రచారకు నిపుణులలోఉంటున్నారన్న సంగతి గురించి సభ్యునకు ఏదైనా సమాచారం తెలిస్తే అది ప్రభుత్వానికి తెలియబర్చ వలసి ఉన్నదని ఆయన అన్నారు.

విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ జోక్యం చేసుకుని, విదేశ ప్రచార నిపుణులను గురించి నోటితో గాని, లిఖిత పూర్వకంగాని ఎట్టి సమాచారమూ తమకు అందజేయ లేదన్నారు. కనుక ఆ సమాచారం తెలియ జేయవలసిందిగా సభ్యులను కోరుతున్నామన్నారు.

విదేశ ప్రచార శాఖ, విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు సరిగా పని చేయటం లేదని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి యిటీవల చేసిన ప్రకటన ప్రభుత్వ దృష్టికి వచ్చినదని, అంతకు పూర్వం శ్రీ దినేష్‌సింగ్, శ్రీ జి. కె. కపూర్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

'అజాద్ కాశ్మీర్ విడుదలయ్యేరోజు ఆసన్నమైంది'

సాదిక్ ప్రకటన

శ్రీనగర్ ఆగస్టు 15— పాక్ ఆక్రమణలో వున్న అజాద్ కాశ్మీర్‌కు దాని దుష్ట పరిపాలనమంచి, బానిసత్వంనుంచి విడుదల సంప్రాప్తమయ్యే రోజు ఇక ఎంతోదూరం లేదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ దేశ స్వతంత్ర దినోత్సవ సందేశంలో ప్రకటించారు.

ఆయన ఇలా అన్నారు. "పద్దెనిమిది సంవత్సరాలుగా మన సోదరులు అటువేపున వుండిపోయి పూనిన ప్రాథమిక హక్కులను సైతం యివ్వని పాక్ పాలకుల బాధలకు గురి అవుతున్నారని తెలుసుకున్నప్పుడు చాలా బాధగా వుంటుంది. వారి పట్ల మనకు పూర్తి సానుభూతి వున్నది. పాకిస్తాన్ ఈ ప్రాంతాన్ని ఖాళీచేసి వెళ్లిపోయే రోజు అనన్న మయింది. మనదేశం నేడు ఒక్క పాకిస్తాన్‌వల్లనే కాదు. చైనా వల్ల కూడా దురాక్రమణను గురియై వుంది. దురాక్రమణదారుల నిర్దాక్షిణ్య మన మాతృభూమి నుంచి తొలగించి వేయడానికి మనం కృత నిశ్చయులమై వున్నాము.

'1947 లో లాగే పాకిస్తాన్ తిరిగి కాశ్మీర్ ప్రజల పురోభివృద్ధికి ఆటంకాలను కలిగించాలని చూస్తున్నది కాని అప్పటి లాగే ఇప్పుడు కాశ్మీర్ ప్రజలు పాక్‌కు భంగభంగం చేయగలరని ఆయన హెచ్చరించారు.

శాసనసభల హక్కులకు నిర్వచనం

రాజ్యాంగాన్ని మార్చాలనిరాష్ట్ర శాసనసభలో తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 16: రాజ్యాంగంలోని 105,194 అధికరణాల క్రింద శాసన సభలకు సంక్రమించిన అధికారాలను, హక్కులను, మరే అధికరణానికో లోబడి ఉన్నట్లు వ్యాఖ్యానించడానికి వీలు లేని విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసన సభలో అనధికార సభ్యుడు శ్రీ సి. కులశేఖరరెడ్డి (కాంగ్రెసు) ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానం గత జనవరి మాసంలో శాసన సభల సభాపతులు ఆమోదించిన తీర్మానాన్ని పోలి ఉన్నది.

శ్రీ ఎ. వాసుదేవరావు (కాంగ్రెసు) ఈ తీర్మానాన్ని బలపరచారు. ఇలాంటి తీర్మానాన్నే తెచ్చిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర సభ్యుడు) కూడా దీనిని బలపరచారు. శ్రీయుతులు పి. రాజగోపాల్ నాయుడు (స్వతంత్ర పార్టీ), రామచంద్రరావు దేశపాండే, బి. శ్రీరామమూర్తి (కాంగ్రెసు) తీర్మానాన్ని వ్యతిరేకించారు.

నేషనల్ డెమోక్రాట్ల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించారు. సుప్రీమ్ కోర్టు అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని శాసన సభల అధికారాలను హక్కులను స్పష్టంగా నిర్వచిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన కోరారు. అయితే న్యాయస్థానాలు ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలకందాలు వంటివి కాబట్టి రాజ్యాంగంలోని 32వ అధికరణం క్రింద సుప్రీమ్‌కోర్టుకు 226వ అధికరణం క్రింద హైకోర్టుకు సంక్రమించిన అధికారాలను తగ్గించ రాదని కూడా ఆయన చెప్పారు.

శ్రీయుతులు పూళ్ల సుబ్బయ్య (కమ్యూనిస్టు)లంకలపు లక్ష్మణదాసు (కాంగ్రెసు) తీర్మానాన్ని సమర్థించారు.

తీర్మానంపై చర్చ రేపు సాయంత్రం 4 గంటలకు కొనసాగుతుంది.

చలన చిత్రాలకు సబ్సిడి

(4 వ పేజీ తరువాయి)

కప్పడుతున్నట్లు మంత్రి చెప్పారు.

అఖిల భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని హర్షించారు. పరిశ్రమలో వున్న వారికి అధిక భారాన్ని తక్కువ చేయడానికి వినోద పన్నును తగ్గించడం కూడా అవసరమని ఇట్టి ప్రోత్సాహాన్ని కూడా ప్రభుత్వం యివ్వాలని కోరారు.

శ్రీమతి జమున మాట్లాడుతూ 'కీలుబొమ్మలు, చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా ఎన్నుకొన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రం బర్లాండ్‌లో జరుగనున్న 10 వ అంతర్జాతీయ చలన చిత్ర ఉత్సవంలో భారత దేశం తరపున ఎన్నుకోబడినదని ఆమె చెప్పారు.

శ్రీ రేలంగి వెంకట్రామయ్య ప్రభుత్వ సహాయం అల్యూమినియంలోకి రాగానే తాము హైదరాబాద్ రావడానికి సిద్ధమని అన్నారు. తనను రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమాస్టరుగా గుర్తిస్తుందని ఆశిస్తున్నామని శ్రీ రేలంగి చెప్పినప్పుడు పాలరైన జనం హర్షధ్వానాలు చేశారు.

శ్రీ ఎ. నాగేశ్వరరావు రాష్ట్రంలో తీసే చిత్రాలకు ప్రభుత్వం ఇస్తున్న రూ 5000 సబ్సిడీ కాలపరిమితిని 5 సంవత్సరాల వరకు పొడిగించాలనీ, ఈ ఫిలిం పరిశ్రమకుకూడా పన్నే ప్రణాళికలో స్థానం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, శ్రీ వి. మధుసూదనరావు గారలుకూడా ప్రసంగించారు

సమాచార శాఖ డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు, భారత ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుసేన్, కేంద్రమంత్రులు, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డా. బి. గోపాలరెడ్డి, నటుడు శ్రీ ఎన్. టి. రామారావు ఇతర ఫిలిం ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు.

ఇప్పుడు యింకా ఉంది...రేపు యిక్కడ చూడండి...!



రోటరీ ఆయిల్ మిల్సు (ఎక్స్‌పెల్లర్స్) లేక ఘన్నీస్

వివిధ పరిమాణములలో సిద్ధముగా నున్న స్టాకు నుండి లభించును. దృఢమైనవి – నమ్మకమైనవి – నున్నితముగా పనిచేయునవి.

వివరములకు:

HMC HINDUSTAN MACHINE CRAFT

45, Linghi chetty street, Madras-1.

(Telephone No: 22866.)

ప్రతినిధులు లేనోట్ల నిజెంట్లు కావలెను.

సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల

నోటీసు

ఈ క్రింద తెలుపబడిన ఋణగ్రస్తులకు తాము కుదువబెట్టిన పగలకు పూర్తి సొమ్ము చెల్లించి పరిష్కారము చేసుకోవలసిందిగా అర్జీవారీ పోస్టుద్వారాను, రిజిస్టరు పోస్టు ద్వారా డిమాండు నోటీసులు పంపించియు, పరిష్కారము చేసుకోలేదుకద, ఈ క్రింద వివరించిన పగల తాకట్టు అప్పుల క్రింద కుదువబెట్టిన పగలను బ్యాంకు వారు లవలదు(వావిలి భవన్, మెయిన్‌రోడ్, నంద్యాల) 1965 సెప్టెంబరు 4వ తేదీ శనివారము సా. 4—00 గం. లకు, తాకట్టుదారుల జవాబుదారిపై పదు, వ్యయ ప్రయాసలమీదను బహిరంగ వేలములో విక్రయించబడునని యిందు మూలమున నోటీసు యిచ్చుచున్నాము. బ్యాంకివారు వేలమునుపెట్టి నోటీసు లేకుండ గనేపూర్తిగ గాని లేక కొంతభాగమును కాని వాయిదా వేయుటకు గాని లేక తమ బాకీలమరాబట్టుకొనుటకు యితర ఏర్పాట్లను చేయుటకును స్వేచ్ఛ అధికారము కలిగియున్నారు.

వరుస నెం.	జె. ఎల్. నెంబరు	ఋణము తేది	బాకీదార్ల పేర్లు, అడ్రసులు	బాకీ మొత్తము
				రు.
1.	1684/62	10—10—62	శ్రీ అంబటి హనుమంతురెడ్డి S/O సుబ్బారెడ్డి, వ్యవసాయం, వెంగళరెడ్డిపేట, ఎర్రపాడుపోస్టు, నంద్యాల తాలూకా.	190.00
2.	1892/62	1—11—62	శ్రీ ఎ. మల్లయ్య S/O సుబ్బయ్య V.L.W. C/O ఎం. కమలమ్మ, హెడ్‌మిస్ట్రెస్, స్పెషల్ సమితి ఎలిమెంటరీస్కూల్, తాళ్లూరు పోస్టు, నందికొట్కూరుతాలూకా	70.00
3.	1907/62	2—11—62	శ్రీ బిక్కంరామిరెడ్డి, S/O వాగిరెడ్డి, వ్యవసాయం, లింగాల, గుండుపోసల పోస్టు, కోయిలకుంట్ల తాలూకా.	120.00
4.	8/63	3—1—63	శ్రీ పసంతాల రామయ్య S/O సుబ్బయ్య, వ్యవసాయం, వేల్పనూరు పోస్టు, నందికొట్కూరు తాలూకా.	200.00
5.	30/63	8—1—63	శ్రీ సిరిపి సుద్దులేటిరెడ్డి S/O తిమ్మారెడ్డి, వ్యవసాయం, లింగాల గుండుపోసలపోస్టు, కోయిలగుంట్ల తాలూకా.	800.00
6.	44/63	12—1—63	శ్రీ టి. సాంబయ్య S/O గౌరయ్య, వర్తకము, నెం 72/5 నంద్యాల	520.00
7.	55/63	23—1—63	శ్రీ బోయపల్లి సుబ్బారెడ్డి S/O నాగిరెడ్డి, వర్తకం, పులిమద్ది పోస్టు, నంద్యాల తాలూకా.	200.00
8.	66/63	30—1—63	శ్రీ కాటమరెడ్డి సుబ్బారెడ్డి S/O పెద్దనాగిరెడ్డి, వ్యవసాయము తెల్లాపూరు, గోస్పాడు పోస్టు, ఆళ్లగడ్డ తాలూకా.	300.00
9.	81/63	4—2—63	శ్రీమతి యెర్రా బత్తులచిన్నమ్మ, W/O స్వామిరెడ్డి, కొత్తపల్లి పోస్టు, నంద్యాల తాలూకా.	250.00
10.	93/63	11—2—63	శ్రీ చిలమూరు నాగిరెడ్డి S/O పెద్ద శివనాగిరెడ్డి, వ్యవసాయం, గోస్పాడు పోస్టు, ఆళ్లగడ్డ తాలూకా.	200.00
11.	127/63	28—2—63	శ్రీ బొల్లా సుబ్బయ్య, S/O నాగయ్య, వ్యవసాయం, కొత్త రామాపురం, బాపుముక్కలపోస్టు నందికొట్కూరు తాలూకా.	90.00
12.	149/63	8—3—63	శ్రీ గడ్డా సామేలు, S/O ఆదమ్స్, వ్యవసాయము, భీమవరం పోస్టు, నంద్యాల తాలూకా.	55.00
13.	176/63	15—3—63	శ్రీ బిడుదూరి కొండారెడ్డి, S/O చిన్న నారాయణరెడ్డి, వర్తకము, గాడివేముల పోస్టు, నంద్యాల తాలూకా.	475.00
14.	188/63	21—3—63	శ్రీ టి. రామిరెడ్డి, S/O బుచ్చిరెడ్డి, వర్

దేవాదాయ బిల్లు సమష్టి పరిశీలక సంఘానికి నివేదన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16 : ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయబిల్లుని ఇవ్వాళ శాసన సభవారు, ఉభయ సభల సమిష్టి పరిశీలన సంఘానికి పంపించారు. శాసనసభనుంచి ఈ క్రింది 21 మంది సభ్యులుగా వుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి,న్యాయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ చిన్న అప్పిన యుడు, శ్రీ పి. వాసుదేవరెడ్డి, శ్రీ పి. పద్మనాభం, శ్రీ తరణి రామస్వామి చౌదరి, శ్రీ నాదమునిరెడ్డి, శ్రీ బప్పు, శ్రీ ఎమ్. రామదేవరెడ్డి, శ్రీ కె. అప్పారావు, డెప్యూటీముంత్రి శ్రీ మాకల రామచంద్ర రెడ్డి, శ్రీ కె. ఎన్. నారాయణ, శ్రీ టి. వాయుగ్రీవాచారి, శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి, శ్రీ మోహన్ రావు, శ్రీ కె. గురుస్వామిరెడ్డి, శ్రీ వి. రాజగోపాలనాయుడు, శ్రీ రామచంద్రరావు దేశపాండే, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గిటల్ రెడ్డి, మరి 7 గురు సభ్యులు శాసనమండలి సభ్యులు ఇందులో వుంటారు.

గవర్నరుగారి సచివులు శ్రీ వాసుదేవకృష్ణజీనాయక్ అధ్యక్షస్థానంలో వున్నారు.

పూర్వంనాటి దేవాదాయ భూములను వేలం చేయకుండానూ, లేదా కౌలుదారీ చట్టాన్ని దేవాలయ భూములు పొందేవే రైతులకు అమలుచేయకుండానూ మధ్యేమార్గాన్ని అవలంబించేవద్దతి రాష్ట్రప్రభుత్వం అన్వేషిస్తోందని న్యాయశాఖామంత్రి శ్రీ నరసింహారావు ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానంగా చెప్పారు.

మంత్రి ఇంకా ఇలా చెప్పారు :

"శ్రీ పి. వి. రామస్వామి అయ్యర్‌సంఘం వారు దేవాదాయ, ధర్మాదాయ ఆస్తుల జాగ్రత్తకోసం చేసిన కొన్ని సూచనలు అనుసరించి చట్టయుక్తమైన అధికారాన్ని కలిగి వుండేవిధంగా ఈ బిల్లును రూపొందించాము.

"క్రైస్తవ,మహమ్మదీయమతాలకువర్తించకుండా వుండడానికి ఈ బిల్లులో "హిందూ" అనే పదమును పొందుపరిచాం. ఈ చట్టం యొక్క ఉద్దేశ్యం సాధనకొరకు మాత్రం శిక్షలు, జైళ్లు, బవుద్ధమతాల పేర్లను కూడా చేర్చినాము.

"దేవాలయాలలో విధుల విషయంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని సభ్యులు చేసిన ఆరోపణలను దర్యాప్తు చేయిస్తాము. అవసరమైతే వాళ్లను కూడా విచారిస్తాము. హిందూ దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు వచ్చే లాభాలు హిందూసంస్థలకే ఉపయోగించాలనడం సరికాదు. మన హిందూత్వాన్ని సర్వవ్యాపితం చేయవలెనంటే క్రైస్తవులు వలె ఇతర మతస్థులను ఆకర్షించాలి. అటువంటప్పుడు వర్తమతస్థులకు ఆ యా సంస్థల నుంచి లాభం కలిగించాలి. అప్పుడే మన ఆదర్శాలను సాధించగలము.

"తిరుపతి వాతావరణం కలుషితమవుతోందని కొందరు అంటున్నారు. అక్కడికి వెళ్లు యాత్రీకుని భావమీద ఆది ఆధారపడి వుంటుంది.

"ఒకడు పిసాలు కట్టలు చేసుకునేందుకు అక్కడికి పోతున్నాడు. మరొకడు మరో వంద పిసాలు కొత్తగా తెచ్చుకుని వస్తున్నాడు. అంతా బాగుందనుకు. అయితే ఇది చట్టాల ద్వారా నివారణ అయ్యేదిగాదు.

"కేవలం భవనాలవల్ల, యాత్రికుల శాలల వల్ల వాతావరణం అపవిత్రం గావడంలేదు. మానవశాలల్లో ఏమివున్నవనే ప్రశ్న. ఆ భవనాల్లో వచ్చినవారు అట్టేకాలం వుండకుండా ఒకరోజే వుండేట్లు చేయాలని దేవస్థానాధికారులు ఆలోచిస్తున్నారు. వాతావరణం పవిత్రంగా వుంచాలనే ప్రతివారి అభిప్రాయము. దేవుడు వుండేచోట పవిత్రంగా వుండాలనే ప్రభుత్వ అభిప్రాయం."

శాసనసభలో సభ్యుల తీవ్ర విమర్శ

దేవాదాయ ధర్మాదాయ ఆస్తులను రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ధర్మకర్తలు, ఆ ర్చకులు దుర్వినియోగపరుస్తున్నారనీ ఆ యా భూములను అన్యాయంగా ఆక్రమించుకొంటున్నారనీ పలువురు సభ్యులు దేవాదాయ ధర్మాదాయబిల్లుపై చర్చలో పాల్గొంటూ, నేడు రాష్ట్ర శాసన సభలో తీవ్రంగా విమర్శించారు.

భక్తులంటే చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం గట్టిచర్యలు జరపాలని వారు విజ్ఞప్తి చేశారు. దైవదర్శనం విషయంలో స్త్రీలకు పురుషులకు వేరువేరు క్యూలు ఏర్పరచడం ఇతర దేవాలయాధికారులు చూపిస్తున్నారనికూడా వారు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

దేవాదాయ శాఖామంత్రి శ్రీ వాసుదేవ కృష్ణజీనాయక్ అధ్యక్షస్థానంలో వున్నారు.

దేవాలయాల ఆస్తులు ఆదాయాల వివరాలు ప్రచురించడం తప్పనిసరిచేయాలనీ, లెక్కల పుస్తకాలు సరిగా వున్నాయనీ, లేకపోతే దేవాలయాల విధులు లక్షిత మొత్తాలలో శైథిల్యం చెందుతుందనీ నేడు చర్చను ప్రారంభిస్తూ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆచార్ల దామోదరచంద్రరెడ్డి అన్నారు.

దేవాలయాల ఆదాయంలో మిగులును విద్యాభివృద్ధికి యాత్రికులకు అదనపు సౌకర్యం కలిగించడం ఉపయోగించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ గోపిడి గంగారెడ్డి కోరారు. దేవాలయాల్లో జంతువులను బలియిచ్చే అలవాట్లను నిషేధించాలనీ చిన్న పెద్ద అనే వివక్షత లేకుండా భక్తులందరికీ దైవదర్శనం కలిగించే అవకాశాలు ఏర్పరచాలనీ ఆయన అన్నారు.

దైవభక్తి ఆత్మగౌరవం కలవారిని ధర్మకర్తలుగ నియమించాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ కె. మారారెడ్డి విజ్ఞప్తి చేశారు. దేవాలయాల విధులు మంత్రవారికి బాగా ఉపయోగపడాలి. దేవాదాయ ధర్మాదాయ స్థలాలు దురాక్రమణ జరుగకుండా చూడటానికి ప్రతిజిల్లాకు ఒక్కొక్క ప్రత్యేకాధికారిని నియమించి, సర్వే చేయించాలి అని ఆయన సూచించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ఈ యేడే ఈ బిల్లును చట్టంగా చేయాలని కోరారు. దేవాలయాల ఆస్తులను పంచాయితీసమితులే నిర్వహించాలి. మతముల చుట్టూ ఏర్పడుతున్న మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు.

దేవాదాయ భూములను అన్యాయంగా ఆక్రమించుకొంటున్న వారిపై చర్యలుతీసుకొని ఆ యా భూములను స్వాధీనం చేసుకోవాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. నాగయ్య అన్నారు. ఈ శాఖలో ఉద్యోగస్తులను ఎక్కువచేసి, తద్వారా ధనాన్ని వ్యర్థం చేయవద్దు అని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. ఎన్. నారాయణ ఈ బిల్లుద్వారా తీసుకొనివచ్చిన సూత్రాలను హర్షించారు. దేవాదాయవిధులు వేదపాఠశాలలకై వినియోగించాలి. దేవాలయాల భూములు ప్రజల సొమ్మునకు వాటిపై దురాక్రమణ జరుగకుండా జాగ్రత్తపడాలి. ధర్మాదాయాలను ఏర్పరచడంలోవున్న ఉద్దేశ్యాన్ని సిద్ధింపచేయాలి. తిరుపతి దేవాలయం ధనంతో చౌకగా లభించగల మతగ్రంథాలను ప్రచురించాలి. యాత్రికుల సౌకర్యార్థం తిరుపతిలో 12 లక్షల రూపాయల వ్యయంతో 10 పత్రాలను కట్టడానికి ధర్మకర్తల సంఘం ఎర్పరుచుంది. మరికొన్ని ఆదనపు సౌకర్యాలకుగూడ చర్యలు తీసుకొంటున్నారు. తిరుపతిలో దొంగతనాలు విపరీతమవుతున్నాయి. పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా చేయడానికి ప్రత్యేకశ్రద్ధ చూపాలి. పోలీసు అధికారులను తరచుగా బదిలీ చేయిస్తూ వుండటం అవసరమని ఆయన పేర్కొన్నారు.

బీద యూనాం రైతాంగానికి యిచ్చిన హక్కులను 'గిఫ్ట్'గా పరిగణించడం అన్యాయం అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నల్ల నారాయణ అన్నారు. ధర్మకర్తల సంఘానికి సభ్యులను నియమించే విధానం, అధ్యక్షుని ఎన్నికవిధానం ఆయన వ్యతిరేకించారు. సభ్యత్వం సంపాదించుకొనడానికి గ్రామాలలో రాజకీయాలలో విభేధాలు ఏర్పడి ప్రజలలో ఐకమత్యానికి భంగం కలుగుతున్నదని ఆయన విమర్శించారు. ఈ సంఘానికి ఎన్నిక విధానంద్వారా సభ్యత్వాలను కల్పించాలి. దేవాదాయ ధర్మాదాయ ఆస్తులు దుర్వినియోగమవుతున్నాయనీ, దురాక్రమణను అరికట్టి ఆ యా ఆస్తులను స్వాధీనపరుచుకోవాలనీ ఆయన కోరారు.

———:o:———

ఐదవ ఉక్కు కర్మాగారం స్థలం

కేంద్రనిర్ణయం తెలిశాకే

నిపుణుల నివేదిక వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16 : ఐదవ ఉక్కు కర్మాగారం ఎక్కడ ఏర్పాటు చెయ్యాలి అన్న విషయమై కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిన మీదటనే, ఆ కర్మాగారానికి సంబంధించి ఆంగ్లో—అమెరికన్ నిపుణుల బృందం సమర్పించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ కె. గోవిందరావు అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు ముఖ్య మంత్రి సమాధానం చెబుతూ ఆంగ్లో—అమెరికన్ నిపుణుల బృందం నివేదిక ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా అందలేదని తెల్పారు.

ఐదవ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయదగు స్థలం విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త వైఖరిని గూర్చి ప్రశ్నించగా, అందుకు సంబంధించిన సమాచారమేమీ తమకు అందలేదని ముఖ్య మంత్రి చెప్పారు. ఈ కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయ దగునంటూ ఆంగ్లో—అమెరికన్ నిపుణుల బృందం వెసిన సిఫారుసును కేంద్ర మంత్రుల ఉపసంఘం ఆమోదించినట్లు తాము వార్త పత్రికలలో చదివామని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు. నిపుణుల బృందం నివేదిక ప్రతిని పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఇదివరకే కోరిందనీ, కర్మాగారం స్థలం విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలిసిన మీదట దానిని విడుదల చేయటం జరుగుతుందనీ వివరించారు.

శ్రీ వావిలాల : "ఆ నివేదికను బట్టి డైనా విడుదల చేయవచ్చును. అది రహస్య పత్రమేమీ కాదు. అది అందరూ చూడదగిన పత్రమని కేంద్ర మంత్రే అన్నట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి: అది రహస్య పత్రం కాదన్న విషయంలో శ్రీ వావిలాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అయితే దానిని విడుదల చేయడానికి కొంత వ్యవధి పడుతుంది.

న్యూఢిల్లీలో దేవనగర్ ఆంధ్రకన్యావిద్యాలయ విద్యార్థినులు, న్యూ రాజేంద్రనగర్‌లోని బాల్‌కంజీదారీ విద్యార్థినులు ఈ నెల 12 వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతిని దర్శించి ఆశీర్వదించారు

స్థానిక సంస్థల్లో స్వల్పకాల సిబ్బందికికూడా తాత్కాలిక సహాయం : ముఖ్యమంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16 : రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇటీవల మంజూరు చేసిన తాత్కాలిక సహాయాన్ని స్థానిక సంస్థలలో నిర్ణీత సమయకోసం నియుక్తులయ్యే సిబ్బందికి కూడా వర్తింపజేయటం జరిగిందనీ, అయితే వీరికి ఆ సహాయం లభించిందీ లేదీ తమ వద్ద ఇదమిత్థమైన సమాచారం లేదనీ ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈవేళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఇందుకు సంబంధించిన సమాచారం ప్రభుత్వశాఖవద్ద కూడా సిద్ధంగా లేదని ఆయన తెల్పారు.

శ్రీ కె. గోవిందరావు అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి ఈ సంగతి చెప్పారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

అభివృద్ధి కార్యకలాపాల నిమిత్తం బుణాలు జారీచేసేందుకు సహకారం, మొదటి తరగతి పురపాలక సంఘాలను అనుమతించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వంముందు లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుకు తెలియజేశారు.

శ్రీ కె. రాఘవులు అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, ఆక్కౌంట్సు టెస్ట్ పరీక్షాకేంద్రాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వం పరిశీలించగలదన్నారు.

వెల్లూరుజిల్లాలో మురికివాడల నిర్మూలన పథకాల నిమిత్తం, ప్రభుత్వం ఎట్టి కేటాయింపులు చేయలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ కె. రామయ్యకు తెలియజేశారు. వెల్లూరు పురపాలకసంఘం తలపెట్టిన మురుకుపాలుదల పథకం 1965 లో పూర్తిఅవుతుందో కాదో తాము ఖచ్చితంగా చెప్పలేమని ఆయన శ్రీ ఎన్. వేమయ్యకు తెలియజేశారు. ఈ పథకం అమలుకు అప్పుడే రు. 5 లక్షల 80 వేలు ఖర్చు అయిందని కూడా ఆయన చెప్పారు.

శ్రీ పి.హెచ్. నాగభూషణరావు అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యుత్తరమిస్తూ, పరంగల్లు పట్టణంలో మురుగు పారుదల పథకాన్ని అమలుపరచాలని ప్రభుత్వం ఆదుర్దాపడుతున్నదనీ, వాలుగల ప్రదేశాలలో ఇందునిమిత్తం సుమారు రు. 50 లక్షల కేటాయించటం జరిగిందనీ తెల్పారు.

———:o:———

ఖాదీ సంస్థ అవకతవకలు

లెక్కలలో అనేకలోపాలు వున్నట్లు మంత్రి అంగీకారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13 : ఆంధ్ర శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర ఖాదీగ్రామోద్యోగ మండలి విషయం ప్రముఖంగా ప్రస్తావనకొచ్చింది. అధికారపక్షంలోని సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా ఆర్థిక పారిశ్రామిక మంత్రి శ్రీ చెన్నారెడ్డిపై ప్రశ్నల పరంపర కురిపించారు.

ఈ ప్రశ్నలకు సాధ్యమైనంత సంతృప్తికరంగా జవాబులు చెప్పటానికి శ్రీ చెన్నారెడ్డి ప్రయత్నించినప్పటికీ ఎవరూ సంతృప్తి చెందలేదు. శ్రీ వజ్రవేలుచెట్టి ప్రశ్నకు సమాధానంగా ఈ సంస్థ లెక్కలను 1955—56 నుంచి 1958—59 వరకు చార్టర్డ్ ఎకౌంట్సు ఆడిట్ చేశారనీ, 1963 మార్చి 31వ తేదీవరకు లెక్కలను ఎకౌంటెంటు జనరల్ కార్యాలయం సమీక్షించి ఆడిట్ చేసిందని, మంత్రి జవాబు చెప్తూ ఈ ఆడిట్ నివేదికను ఖాదీ సంస్థ శాసనసభకు సమర్పించారు.

శాసనసభకు సమర్పించిన ఆడిట్ నివేదికలో ఈ సంస్థ రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ మండలికి చెందినదిగానీ, అని హైదరాబాద్ ఖాదీ సమితికి చెందినదని సభ్యులు వెంటనే ఆక్షేపణ తెలియజేశారు.

ఎక్కడో పొరపాటు జరిగిపోయిందని, ఈ సంస్థ లెక్కలను 1963 వరకు సక్రమంగా ఆడిట్ చేయబడేటట్లు తాను శ్రద్ధ వహించగలనని శ్రీ చెన్నారెడ్డి హామీ ఇచ్చారు.

బకాయిల వసూలుకై రాష్ట్ర గ్రామోద్యోగమండలిలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయటం జరిగింది. అప్పులు ఇవ్వటంలోను, వసూలుచేయటంలోను ఈ సంస్థలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని మంత్రి అన్నారు.

లెక్కలలో లోపాలు ఉండటానికి కారణమైనవారిపై ప్రభుత్వం చర్య తీసుకొనవలసి శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినవారిపై చర్య తీసుకొనడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తుందని, శ్రీ చెన్నారెడ్డి చెబుతూ అనేక సందర్భాలలో అవసమ్మకస్థులకే అప్పులు ఇవ్వటం జరిగిందని అన్నారు. వీటికి కారణం కొందరు ఉద్యోగులు. వారిని పస్పెండు చేయటమో, వారంతటవారే ఉద్యోగానికి రాజీనామా చేసి పోవటమో జరిగిందని ఆయన తెలియజేశారు.

రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ మండలిలో చేయదగు మార్పులు గురించి తాము, ముఖ్యమంత్రి అఖిలభారత ఖాదీ మండలి అధ్యక్షుడు శ్రీ దేబర్‌తోచర్చలు జరుపగలమని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. శ్రీ దేబర్ ఆగస్టు 17, 18 తేదీలలో హైదరాబాద్ వస్తున్నారు.

ఎ. జి. ఆఫీసు తరలింపు సమస్య

కేంద్రం వైఖరిపట్ల ముఖ్యమంత్రి విచారం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16 : అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయాన్ని (ఆంధ్రప్రదేశ్) మద్రాసునుంచి తరలించే విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి శోచనీయంగా వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈవేళ శాసనసభలో తెల్పారు.

ఆ కార్యాలయాన్ని హైదరాబాదుకు తరలించేముందు కార్యాలయానికి, నివాసానికి కావలసిన వసతి సదుపాయాలు చూపాలంటూ కేంద్రం విధించిన షరతు అంత తేలికగా అవగాహన కావటంలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

———:o:———

సాధు సుబ్రహ్మణ్యం నిరశనవ్రతం విరమణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16 : మద్య నిషేధచట్టాన్ని పూర్తిగా అమలుచేయాలని కోరుతూ, సత్యాగ్రహం ప్రారంభించిన శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఈవేళ ఉస్మానియా ఆస్పత్రిలో తమ ప్రాయోపవేశం విరమించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ మేకా రంగయ్య అప్పారావు ఈవేళ మధ్యాహ్నం శ్రీ సుబ్రహ్మణ్యంగారిని ఉస్మానియా ఆస్పత్రిలో కలుసుకున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యం సజ్జన్ లాగి ప్రాయోపవేశాన్ని విరమించారు.

హరిజనులకి మంత్రివర్గ హోదాగల—మంత్రిపదవిని మంత్రివర్గంలో ఇవ్వాలని ప్రాయోపవేశం ప్రారంభించిన శ్రీ గోవాడ నిరీక్షణరావు కూడా నిన్న ప్రాయోపవేశాన్ని విరమించారు.

పరిశ్రమలకు ముడి పదార్థాల పంపిణీ

త్వరలో ప్రభుత్వంచే జిల్లాస్థాయిలో సంఘాల ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 16 : పరిశ్రమలకు ముడిపదార్థాలను కేటాయించేందుకు ప్రభుత్వం త్వరలోనే జిల్లాస్థాయిలో సంఘాలు ఏర్పాటుచేస్తుందని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రకటించారు.

రాష్ట్రంలోని సిమెంటు పరిస్థితిని గూర్చి, పారిశ్రామికవేత్తలకు, ఇతరులకు దానిని సక్రమంగా పంపిణీ చేయడానికి అనుసరించదగు పద్ధతులనుగూర్చి, ఈ నెల 20వ తేదీన సమావేశం కానున్న రాష్ట్ర స్థాయిలో ఉన్న పారిశ్రామిక సంప్రతింపుల సంఘం చర్చిస్తుందని ఆయన చెప్పారు.

జిల్లా ప్రాంతాలలో సిమెంటు కావాలని దరఖాస్తులు పెట్టుకున్నవారిలో 733 మందికి పర్మిట్లను ఇవ్వడం జరిగిందని, 434 దరఖాస్తులను త్రోసిపుచ్చడమైందని, ఆయన చెప్పారు.

మునిసిపాలిటీ లేక పంచాయితీలు సాంకేతిక కారణాలవల్ల ఆమోదించిన ప్లానులు వున్నందువల్ల వాటిని తిరస్కరించడం జరిగింది.

కంట్రోలు వస్తువుల దుర్వినియోగంపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ కొంతమంది పర్మిట్లున్నవారు చీకటిబజారు ధరలకు కంట్రోలు వస్తువులను విక్రయిస్తున్నారని మంత్రి అంగీకరించారు.

స్పీకరు : కంట్రోలు వస్తువుల వినియోగంలో అటువంటి పనులు జరుగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన విధానాన్ని రూపొందించడానికి మీరు చర్యలు తీసుకోవాలి.

మంత్రి : ఆగస్టు 20వ పారిశ్రామిక సంప్రతింపుల సంఘం ఇక్కడ సమావేశం కాబోతుంది. అందులో అన్ని విషయాలను చర్చించడం జరుగుతుంది.

ప్రస్తుతం రాష్ట్రానికి 1.29 లక్షల టన్నులు అదనంగా వస్తోంది. (ఇది ఆహార ధాన్యాలను నిల్వచేయడానికి గిడ్డంగుల నిర్మాణానికి 0.15 లక్షల టన్నుల ప్రత్యేక కోటాకు అదనం.)

దంపుడు బియ్యం సంఘాలపై విమర్శలు వచ్చిన కారణంగా, వాటికి ఋణాలివ్వడం లేక ఆర్థిక సహాయం చేయడాన్ని ఆపివేయవలసిందిగా ప్రభుత్వం రాష్ట్ర ఖాదీ బోర్డుకు సంబంధించి ఇప్పుడు ఒక లేఖ వ్రాసిందని మంత్రి, శ్రీ వై. పెద్దయ్యకు తెలియజేశారు. మైనారిటీ యజమానులకు సాంకేతిక సహాయంచేసే విషయం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్యన ఉన్నదని శ్రీ ఎన్. వేమయ్యకు చెప్పారు.

తృతీయ ప్రణాళికలో తొళ్ళ పరిశ్రమ

శాసనసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 15 : తృతీయ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో తొళ్ళ పరిశ్రమకై ఒక కోటి రూపాయలు కేటాయించడం ఖరారైనా అటు తరువాత ఈ మొత్తాన్ని 41 లక్షల రూపాయలకు తగ్గించటం జరిగిందని 11వేదీన శాసనసభలో ఆర్థిక పరిశ్రమం మంత్రి డా. చెన్నారెడ్డి అన్నారు.

1961 ఏప్రిల్ నుంచి 1965 మార్చి 31 వరకు 24.60 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మిగిలిన 17 లక్షల రూపాయలను ఖర్చు పెట్టాలని తొళ్ళ పరిశ్రమండలి సిఫార్సు చేసింది.

శ్రీయుతులు రాంగోపాల్‌రెడ్డి, రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఆంధ్ర తెలంగాణా ప్రాంతంలోని చిన్న పరిశ్రమలను పదేళ్ళలో లేదా విధంగా బుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియ జేశారు.

శ్రీ సి. డి. నాయుడు తదితరులు అడిగిన మరో ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఆజరాము ప్రసాద్ సమాధానం చెబుతూ రాష్ట్రంలో 13 స్వచ్ఛంధ కుటుంబ నియంత్రణ కేంద్రాలు పని చేస్తున్నాయనీ వీటికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయటం లేదనీ అన్నారు.

Say Swiss Welded Mesh for STRENGTH
Say Swiss Welded Mesh for SAFETY
Say Swiss Welded Mesh for ELEGANCE

because it lets in only light and air, welded mesh has hundreds of uses—in the kitchen, pantry, nursery, garden, roof, etc. and thousands are using it all over India.



THE Swiss WELDED MESH CO
PRIVATE LIMITED
A-7-INDUSTRIAL ESTATE AMBATTUR-MADRAS-58

TRADE ENQUIRIES WELCOME FROM ALLOVER INDIA

SAMS/SWM-4

ఫిలిప్స్ రేడియో శబ్దమాధుర్యంలోవున్న ప్రత్యేకత ఏమిటో?

ఫిలిప్స్ రేడియోల శబ్ద మాధుర్యంలోని యీ ప్రత్యేకతకు అనేక కారణాలున్నాయి. వివరాలు మీ ఫిలిప్స్ రేడియో డీలరు సంతోషంగా చెప్తాడు. మనమే మొదలుపెడ్దాం.

ఫిలిప్స్ రేడియో "నజీవ" శబ్ద మాధుర్యం మిమ్మల్ని మైమరపిస్తుంది. అంటే బొరుగా పలకడం లేదా శ్రావ్యంగా, ఇంపుగా లేదా గంటలా స్పష్టంగా వినిపించడమేకాదు. ఈ లక్షణాలన్నీ రేడియోలో ఇమిడివున్నాయి.

ఫిలిప్స్ అద్భుతమైన, సహజ శబ్ద మాధుర్యాన్ని గూర్చి మీ ఫిలిప్స్ రేడియో డీలరునే అడిగారంటే అనేక కారణాలున్నాయంటాడు. ముమ్మాటికి నిజమే. ఏమంటే శబ్ద మాధుర్యాన్ని గురించి ఫిలిప్స్ శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లకుగాక మరెవ్వరికి బాగా తెలుస్తుంది? భారతదేశ పరిస్థితులలో బాగా పని చేసేలా వీరేకదా సర్క్యూట్ డిజైన్లు, ప్రత్యేక విడిభాగాల డిజైన్లను తయారుచేశారు. వారు చేసే రేడియోలు బాగా నమ్మకంగా పని చెయాలనే దృష్టి ఫిలిప్స్ టెక్నీషియన్లకు కాక మరెవ్వరికి వుండదు.

మీ ఫిలిప్స్ రేడియో డీలరు, తయారు చేసే యీ పద్ధతులన్నీ చూచాడు. చాలాకాలం ఫిలిప్స్ ఫ్యాక్టరీలో శిక్షణ పొందేక తను ఫిలిప్స్ అనుమతిపొందిన డీలరయ్యాడు. నాణ్యతలో ఏలాంటి లోపాలు లేకుండా ఎంతోజాగ్రత్తగా ఫిలిప్స్ రేడియోలోని విడిభాగాన్ని ఎలాచేస్తారోకూడా మీకు చెప్తాడు.

ఇవన్నీ చూచి తెల్సుకోవడమేకాదు. మీ రేడియో ఏ ఇబ్బందీలేకుండా చాలాకాలం దాని సాటిలేని శబ్ద మాధుర్యాన్ని మీకు బాగా వినిపించేలా చూడాలని మీ ఫిలిప్స్ రేడియో డీలరు ప్రత్యేక శిక్షణకూడా పొందాడు.

ఫిలిప్స్ డీలరు అధార పాత్రుడు. అతని పరిచయాన్ని పొందండి.

అనుమతిపొందిన నరి ఫిలిప్స్ డీలరు షాపుకూ యీ గుర్తుంది. ఫిలిప్స్‌కు అనుమతిపొందిన డీలర్లు దేశమంతటా వున్నారు. పూర్తి శిక్షణ పొంది అసలైన ఫిలిప్స్ విడిభాగాలతో, ఆధునిక పరికరాలు పనిముట్లతో నమ్మకంగా, నేర్పుతో జాగ్రత్తగా సేవ చేయడానికి సిద్ధంగావున్నారు.

PHILIPS

ఫిలిప్స్ రేడియో

లక్షలాది ప్రజలు ప్రయత్నించి, పరీక్షించి, విశ్వసించినది

FWTPHR 2493

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radha Krishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3, Editor Sambhu Prasad Vijayawada 667 660.